నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
పేజీలు 8
శనివారం | 7 మార్చి 2026





# ఒంటిమిట్టలో పింఛన్ల మాఫియా..!

**-టిడిపి ముసుగులో వైసిపి నాయకుడి దందా**

**-పింఛన్ ఇప్పిస్తానంటూ వేల రూపాయల వసూళ్లు**

**-కోట్లకు పడగెత్తిన పింఛన్ అక్రమార్కుడు**

**-డబ్బులు ఇచ్చినా పింఛన్ ఇప్పించని వైనం**

**-మోసపోయిన బాధితులు త్వరలో ఉన్నతాధికారులను కలిసే అవకాశం**

**-ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే నా పార్టీ,,**




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** నిరుపేదలు ఆశా జీవులు, వారి ఆశావాదాన్ని అలుసుగా తీసుకున్న అధికార పార్టీ ముసుగులో ప్రస్తుతం వైసిపికి అనుకూలంగా పనిచేస్తున్న ఓ నాయకుడు ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తాం, పింఛన్లు ఇప్పిస్తాం అంటూ నిరుపేదలకు ఆశలు కల్పించి వేల రూపాయలు వసూళ్లు చేస్తూ, అడిగిన వారిని బెదిరిస్తూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉన్నట్లు నటిస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న సంఘటనలు ఒంటిమిట్టలో చోటు చేసుకున్నాయి. ఒంటిమిట్ట మండలంలోని ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని ఆనుకుని ఉన్న ఒక పంచాయతీలో నివాసం ఉంటూ టిడిపి నాయకుడు అని చెప్పుకుంటూ వైసీపీకి పనిచేస్తున్న ఓమైనారిటీ నాయకుడు గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు ఇప్పిస్తానంటూ ఎస్టి ఎస్సి మిగతా 2లో

# టిడిపి కారకర్తల పార్టీ



**-ఎంతోమంది కార్యకర్తలను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ**

**-పార్టీ బలోపేతానికి కృషి చేస్తే పార్టీ నీడనే మంచి అవకాశాలు వస్తాయి**

**-పార్టీ బలోపేతమే లక్ష్యం - చమర్తి జగన్మోహన్ రాజు**

**రాజంపేట,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఎంతోమంది సామాన్య కార్యకర్తలను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దుతున్న ఘనత తెలుగుదేశానికి దక్కుతుందని, మనం పార్టీని కాపాడుకుంటే పార్టీ మనకు రక్షణగా గొప్ప స్థానాన్ని అందించే శక్తిగా పనిచేస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



తెలియజేశారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు అధ్యక్షత వహించి, రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు, కార్యకర్తలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచకాలను ఎండగట్టాలనీ, గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు పాల్పడిన భూ అక్రమాలను, అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యకర్తలకు అండగా టీడీపీ ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెన్నంటి ఉండి భరోసా కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల స్థాయి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపు**

**- సోషల్ మీడియా వినియోగంలో యువత జాగ్రత్తగా ఉండాలి**

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచనలు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మహిళల రక్షణకొరకు ప్రభుత్వం చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అవసరమన్నారు. నేరాలు జరుగుతున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు,శక్తి టీంకు,విద్యాసంస్థల్లో హెచ్ఎంలకు సమాచారం అందించాలన్నారు. నేరాలను తొలి దశలోనే ఆపాలని,లేకపోతే అవే పెద్దనేరాలుగా మారే మిగతా 2లో









# తెప్పోత్సవంలో విహరించిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి

**-గుర్రపు వాహనంపై శ్రీనివాసుని బ్రహ్మోత్సవం ..**

**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు అనంతరం ఆలయ కమిటీ వారు బ్రహ్మోత్సవం నిర్వహించారు సాయంత్రం సంధ్య వేళలోఆలయ ఆవరణంలో ఉన్న శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీవారిని శ్రీదేవి భూదేవి సమేతంగా ప్రత్యేకంగా అలంకరించిన తెప్పోత్సవములో శ్రీనివాసుని పద్మావతి అమ్మవారు అలంకరింపజేసి విద్యుత్తు కాంతుల వెలుగులో తెప్పోత్సవ కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని తొలగించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచివందలాదిమంది భక్తులు తెప్పోత్సవం కార్యక్రమాన్ని తిలకించారు. మిగతా 2లో

# ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిలయం ప్రభుత్వ బడి

**-ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి**

**-కలెక్టర్ పిలుపు**

**కడప సిటీ మేజర్ న్యూస్:** విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలు ఆలంబనగా నిలుస్తున్నాయని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కడప కలెక్టరేట్‌నందు 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం' పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు సమృద్ధిగా ఉన్నాయని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిరంతరం మిగతా 2లో





## మహిళ ఉద్యోగుల క్రీడా పోటీలు

**కడప టౌన్, మేజర్ న్యూస్ :** ఎపి ఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పి.నిత్యపూజయ్య, జిల్లా మహిళా విభాగం చైర్మన్ బి.కృష్ణకుమారి, కన్వీనర్ ఎన్.ఎం.సునీత ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2వ రోజు శుక్రవారం మహిళలకు మహిళా డిగ్రీ కళాశాల, నాగరాజుపేట, కడప నందు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. త్రో బాల్, టగ్గా ఫర్, జవాలింగ్ త్రో విభాగాల యందు మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోశాధికారి టీ. శ్రీనివాసులు, డి. పద్మనాభరావు, ఎన్. రాజశేఖర్, కే. సుహాసిని కుమారి సిటీ అధ్యక్షులు కే. చిన్నయ్య, కార్యదర్శి సాంబశివరావు, సశీయుక్త కార్యదర్శి, నవీన్ ఆచారి, సంగీత, సైలేశ్వర్ రెడ్డి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు



## ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిలయం ప్రభుత్వ బడి

**(మొదటి పేజీ తరువాయి)**పర్యవేక్షణతో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు పోటీపడుతూ విద్యను అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి, రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్రం లోనే ప్రథమంగా కడప జిల్లాలో సెంట్రల్ కిచెన్ ద్వారా అందిస్తున్నామని,ఆధునిక పరిజ్ఞానంతో ఐఎఫ్‌బి ప్యానెల్ బోర్డులు,ఎల్ఈడి టీవీల సహాయంతో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మన ఊరి బడిలో మన పిల్లలను చేర్పించకపోతే భవిష్యత్తులో ఊరి బడి కనుమరుగయ్యే పరిస్థితి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వబడిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందని తెలిపారు. కార్పొరేట్ మోజులో పడి ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పేద బడుగు,బలహీన వర్గాలకు విద్య దూరమయ్యే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామకేశవ,బాబు, శివశంకర్ రెడ్డి,మేరీ ప్రసన్న,సరోజ, జయకుమారి,రామ సుబ్బమ్మ,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెప్పోత్సవంలో విహరించిన శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి

**(మొదటి పేజీ తరువాయి)**స్వామివారి పుష్కరిణిలో తెపోసవ కార్యక్రమం అనంతరం స్వామివారు విహరించిన పుష్కరిణిలోని నీళ్లను వేద పండితులు భక్తులపై పవిత్ర పుష్కరి జలములు భక్తులపై చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారుఅనంతరం గుర్రం వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఆలయ వేద పండితులు మొగదలై భరద్వాజ్ బృందము పూలతో అలంకరించి భక్తుల దర్శన మంత్రం బ్రహ్మోత్సవం నిర్వహించారు గ్రామోత్సవము వెంట కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళలు కోలాటం వేస్తూ సందడి చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాటకొండు సత్య సంజీవ కుమార్ ఆలయ ధర్మకర్తలు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మహిళలపై నేరాలను మొదటి దశలోనే అరికట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు,స్నేహితులు, సమాజంలోని ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియా వాట్సాప్,ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాలు, ఫోన్ సందేశాలు,సోషల్ మీడియా అప్డేట్లు చూస్తుండటం వల్ల వ్యక్తులు తమ పనులపై పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారన్నారు. సాంకేతికత మనకు సహాయపడుతున్నప్పటికీ మేధస్సును పూర్తిగా భర్తీ చేయడంలేదని స్పష్టం చేశారు.ఎఐ ఎంత అభివృద్ధి చెందినా మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని,మనం స్వయంగా ఆలోచించడం,మెదడును ఉపయోగించడం తగ్గిస్తే దీని ప్రభావం భవిష్యత్తులో మానవ సమాజంపై పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతం ప్రకారం మనం ఉపయోగించని అవయవాలు క్రమంగా పనికిరాని స్థితికి చేరుతాయన్నారు.మన మెదడును తక్కువగా ఉపయోగిస్తే దాని ప్రభావం భవిష్యత్తులో మన జీవిత విధానంపై పడే అవకాశం ఉందని హెచ్చరించారు.సాంకేతికతతో పాటు మన ఆలోచనా శక్తిని,దృష్టి కేంద్రీకరణను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా అనేక తప్పుడు ఖాతాలు,తప్పుడు సమాచారాలు సులభంగా సృష్టించబడుతున్నాయని, ఫోటోలు,సందేశాలు, సంభాషణలను సులభంగా రూపొందించవచ్చని, కృత్రిమ మేధస్సు (ఎఐ) సహాయంతో సందేశాలను తయారు చేయవచ్చు కాబట్టి సోషల్ మీడియా వినియోగంలో విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. స్నేహితుల కారణంగా కొంతమంది యువత చెడుమార్గంలో వెళుతున్నారని దానివల్ల చిన్న వయసులోనే కేసుల్లో ఇరుక్కుని,ఎఫ్ఐఆర్ నమోదైతే భవిష్యత్తులో పాస్‌పోర్ట్,పోలీస్ వెరిఫికేషన్ పొందడం



కష్టమవుతుందని,ప్రభుత్వ ఉద్యోగాలు రావని వివరించారు.ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ నేటి యువత జెన్-జీ తరానికి చెందిన వారు సోషల్ మీడియా వినియోగం,వ్యక్తిగత సంబంధాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలన్నారు.వివాహం వంటి నిర్ణయాలు తీసుకునే ముందు ఉద్యోగం ఉందా లేదా భవిష్యత్తులో తాను స్వతంత్రంగా నిలబడగలనా లేదా తల్లిదండ్రుల అభిప్రాయం ఏమిటి వంటి అనేక అంశాలను పరిశీలించి,సమగ్రంగా ఆలోచించిన తర్వాతే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.సోషల్ మీడియాలో అభ్యంతరకర ఫోటోలను ఇతరులకు పంపడం,షేర్ చేయడం ప్రమాదకరమని,తీసుకునే ప్రతి చిన్న నిర్ణయం రాబోయే 60 ఏళ్ల జీవితంపై ప్రభావం చూపుతుందని గుర్తించుకోవాలన్నారు. మహిళలు, పిల్లలు, యువతులపై వేధింపులు,అన్యాయాలు, నేరాలు జరిగినా పోలీస్‌శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, పోక్సో,ఈవ్ టీజింగ్,సైబర్ స్టాకింగ్, అత్యాచారాలు వంటి కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌షార్ట్ ఫిలింను, అవగాహన కార్యక్రమాల ఫోటోలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి,మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శంకరమల్లయ్య, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి,శక్తి టీం ఎస్.ఐ గాయత్రి,పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో పింఛన్ల మాఫియా..!

**(మొదటి పేజీ తరువాయి)**పేదల రక్తాన్ని వేల రూపాయల రూపంలో తాగుతున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. తన దందాను కొనసాగించేందుకు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కి చెందిన నాయకులతో ఫోటోలు దిగుతూ తనకు పార్టీలో పలుకుబడి ఉందనే మాయ మాటలు చెప్పి నిరుపేదల దగ్గర వేల రూపాయలు అర్జిస్తూ మోసం చేస్తున్నాడని బాధితులు వాపోతున్నారు. అర్హులు అయ్యుండి పింఛన్ రాని వారు వేల రూపాయలు ఇచ్చినా ఇతని మోసంతో పింఛన్ వస్తుందనే నమ్మకం కూడా లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇచ్చిన పని జరగకపోవడంతో తమ డబ్బులను వెనక్కి ఇవ్వాలంటూ కోరిన వారిని రాజకీయ బలం ఉందంటూ బెదిరింపులకు దిగుతున్నారని కొంతమంది వాపోయారు. ఇతని అక్రమ దందా స్థానిక అధికారులకు తెలిసిన అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇతని దందాకు బలైన వారికి న్యాయం చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. చర్యలు తీసుకొని పక్షంలో త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా ఇలాంటివారి అధికార పార్టీ కి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి : రైతు సంఘాల ధర్నా



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ అమలు చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చింతకొమ్మదిన్నె తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు బి. దస్తగిరి రెడ్డి, వి. అన్వేష్ మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని ఆరోపించారు. రెవెన్యూ యంత్రాంగం ఈ విషయాన్ని చూసి చూడనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో భూమిలేని పేదలకు భూములు పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో వందలాది ఎకరాల అసైన్డ్ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, రాజకీయ పలుకుబడి ఉన్నవారు, ధనవంతులు, స్థానికేతరులు మరియు కొంతమంది ప్రజాప్రతినిధులు బినామీ పేర్లతో దొంగ పట్టాలు, పాస్ పుస్తకాలు ఆన్లైన్‌లో నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు.గత 14 సంవత్సరాలుగా అసైన్డ్ కమిటీ సమావేశాలు నిర్వహించలేదని, అయినప్పటికీ ప్రభుత్వ భూములకు పాస్ పుస్తకాలు ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. దీనికి బాధ్యులైన రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులను వెంటనే కల్పించాలని కోరారు. భూమిలేని నిరుపేదలకు కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి జకరయ్య, అధ్యక్షుడు రఘు, రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిన్న సిద్దయ్య, సుబ్బారెడ్డి తదితరులు మరియు భూమిలేని నిరుపేదలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి 8న) పురస్కరించుకొని నిర్వహిస్తోన్న వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో జీవనజ్యోతి పాఠశాల విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విశ్వనాథరెడ్డి పోలీసులు వినియోగించే ఆయుధాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. పోలీసుల విధులు, ప్రజల భద్రతకోసంచేపట్టే కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలపై విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నాగ మురళి ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వేమన మంతన -2K 26లో కేఎల్ఎం విద్యార్థినుల ప్రతిభ




**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ నిర్వహించిన 'వేమన మంతన -2K 26' కార్యక్రమంలో కేఎల్ఎం కళాశాల ఎంబీఏ విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వ్యాపార నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మేనేజ్మెంట్ మీట్‌లో ద్వితీయ సంవత్సరం ఎంబీఏ విద్యార్థిని షేక్ ఆఫ్రిన్ ప్రథమ బహుమతి సాధించారు.అదేవిధంగా మార్కెటింగ్ ఈవెంట్‌లో విద్యార్థినులు షాధకూన్, లిఖిత రెడ్డి, అనూషలు జట్టుగా పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినులను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే. చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఎం.వి. రత్నమ్మ, బోధన మరియు బోధనేతర సిబ్బంది అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీదుర్గమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు

**- ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి**



**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక శ్రీసాయి నగర్ కాలనీలో వెలసిన నూతన శ్రీదుర్గమ్మ ఆలయం విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు భక్తీ శ్రద్ధలతో ప్రారంభమైనట్లు ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మహోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం అర్చకుల నైతృత్వంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. మొదటి రోజు బంధనం, దీక్షాహోమం తదితర విశేష పూజలు, రెండో రోజు దుర్గమ్మ మూల విరాట్, ఉత్సవ మూర్తి గ్రామోత్సవం, చివరి రోజు శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి, అమ్మవార్ల శాంతి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి కోరారు.

## ఘనంగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు**



**పులివెందుల మేజర్ న్యూస్:** తవైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ స్టేట్ సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ కొంగనపల్లి విజయ్ కుమార్, వైఎస్ఆర్సీపీ కాంపెయిన్ సెక్రటరీ దేవర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన విభాగ సభ్యుడు లక్ష్మి రెడ్డి, ఇనగళూరు వైఎస్ఆర్సీపీ యూత్ లీడర్ యాడికి బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఎస్వీ సతీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన మరింత కాలం ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సురేష్ బాబును సన్మానించిన గోవిందు నాగరాజు, పస్తం అంజి

**కడప టౌన్, మేజర్ న్యూస్:** వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కె.సురేష్ బాబు కు పదవి వచ్చిన సందర్భంగా శుక్రవారం కడప నగరంలోని అపూర్వ కళ్యాణమండపం నందు పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కడప బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ అధ్యక్షులు గోవిందు నాగరాజు, బేడా బుడగ జంగం కడప జిల్లా నాయకులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి లు మర్యాద పూర్వకంగా సురేష్ బాబు ను కలిశారు.ఆయనకు పూల కుండీ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.దుశ్శాలువతో సత్కరించి సురేష్ బాబు భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.సందర్బంగా వారు మాట్లాడుతూ కడప నగర మాజీ మేయర్ సురేష్ బాబ గతంలో వైసీపీ కడప జిల్లా అధ్యక్షులుగా, అన్నమయ్య జిల్లా పరిశీలుకులుగా,కడప నగర మేయర్ గా ఉమ్మడి జిల్లా కు చేసిన సేవలను గుర్తించి వైసీపీ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సెంట్రల్ ఎగ్జక్యూట్ కౌన్సిల్ నెంబర్ గా నియమించడం చాల సంతోషమన్నారు.ఈ కార్యక్రమములో వైసీపీ నాయకులు వెంకటేష్ యాసిన్ బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి రెండు రోజులపాటు బిజెపి శిక్షణ తరగతులు



**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం నుండి రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందిఅని బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మైంబర్ కొలిశెట్టి పవన్ కుమార్ తెలిపారు.కావున శిక్షణా తరగతులకు భారతీయ జనతా పార్టీ సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు ,కొలిశెట్టి పవన్ కుమార్ బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, కొలిశెట్టి రమణయ్య బిజెపి డిస్టిక్ సెక్రటరీ, టౌన్ ప్రెసిడెంట్ ధర్మశెట్టి వెంకటసుబ్బయ్య ,ఎం ప్రసాదు, ఆర్ రామయ్య, ఎస్సీ సెల్ సుబ్బరాయుడు, , బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మహేష్‌కు రాజ్యసభ ఇవ్వాలి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** బెంగళూరుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ మహేష్‌కు రాజ్యసభ ఇవ్వాలని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి రాష్ట్రపతికి లేఖ రాశారు. త్వరలో ఎంపిక జరగనున్న రాజ్యసభ కు రాష్ట్ర పతి కోటా కింద డాక్టర్ మహేష్‌ను ఎంపిక చేయాలని కోరారు. కర్ణాటకతోపాటు రాయలసీమ ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించిన వ్యక్తి కాబట్టి ఆలోచించి ఇటువంటి వ్యక్తులకు అవకాశం కల్పించాలని కోరారు.

## ఓపెన్ హౌస్‌తో విధ్యార్థులకు విజ్ఞానం

**- ఎస్సై తిరుపాల్ నాయక్**

**వేంపల్లె మేజర్ న్యూస్:**ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో విధ్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలిస్ అమరవీరుల త్యాగాలు, పోలిసుల విధులు, ఎదురయ్యే సవాళ్లు, ఆయుధాలు, పనితీరు, షీటిమ్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ విధ్యార్థులు చదువుతో పాటు సామాజిక సమస్యలు, శాంతి భద్రతల నిర్వహణలో పోలిసుల పాత్రపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో క్రమశిక్షణ పెంపుదలకు దోహదం

**- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**




**వేంపల్లె మేజర్ న్యూస్:** క్రీడలతో క్రమశిక్షణ పెంపుదలకు దోహద పడుతుందని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విధ్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పరుగుపందెం వంటి వివిధ క్రీడా పోటీల్లో విధ్యార్థులు ఉత్సాహంతో ఆకట్టుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ నిత్యం సాధనతో అసాధ్యం కూడా సాధ్యం అవుతుందన్నారు. క్రీడలు ఆడే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, క్రమశిక్షణ, జట్టు భవనతో ఆడాలని ఆకాంక్షిస్తూ ప్రోత్సాహించారు. చదువుతో పాటు క్రీడలు విధ్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. పావురాన్ని ఆకాశంలోకి ఎగురవేసి శాంతి, స్వేచ్ఛ, ఐక్యతకు చిహ్నం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే నీటి కొరత తప్పదు

**-ఆ ప్రతిపాదన తక్షణమే నిలిపివేయాలి**

**- కుంచం వెంకట సుబ్బారెడ్డి**



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** ఆల్మట్టి డ్యాంఎత్తు పెంపు ప్రతి పాదనను తక్షణమే నిలిపివేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు కుంచం వెంకట సుబ్బారెడ్డి కోరారు.కడఫ జిల్లా ప్రొద్దుటూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచితే ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల రైతులు నీటి కొరతను ఎదుర్కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా ఉండేందుకు కేంద్ర జలవనరుల శాఖమంత్రి, ఏపీ, తెలంగాణ సీఎంలకు, కర్ణాటక గవర్నర్‌లకు వినతిపత్రాలు పంపినట్టు ఆయన వెల్లడించారు.

# బ్లాక్ బెల్ట్‌కు అర్హత సాధించిన పోరుమామిళ్ల క్రీడాకారులు

▪ రాష్ట్ర ,దేశస్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలి ▪ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : విజయనగరంలో ఇటీవల నిర్వహించిన తైక్వాండో బ్లాక్ బెల్ట్ పరీక్షలలో వైఎస్సార్ కడప జిల్లాలోని పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన బాలుర విభాగంలో శ్రీనిజ్, గౌస్ లాజం, నాగూర్, మిథీల్ కుమార్ రెడ్డి, ఆసిఫ్, జాఫర్, సఫాన్ బాలికల విభాగంలో తశ్విక, రాజనాల లక్కీ అనే క్రీడాకారులు ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ కు అర్హత సాధించారు. కఠినమైన శిక్షణ, క్రమశిక్షణ మరియు పట్ట అర్హత పరీక్షలను పూర్తి చేసి బ్లాక్ బెల్ట్ స్థాయిని అందుకోవడం పట్ల క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బ్లాక్ బెల్ట్ క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషనర్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అభినందనలు పొందారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను అభినందిస్తూ తైక్వాండో వంటి క్రీడలు యువతలో క్రమశిక్షణ, ధైర్యంఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రం దేశ స్థాయిలో మరింత ప్రతిభ కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి నాయబ్ రసూల్ సీనియర్ క్రీడాకారులు నరసింహ మరియు ఆంజనేయులు పాల్గొని బ్లాక్ బెల్ట్ అర్హత సాధించిన క్రీడాకారులను అభినందించారు. తైక్వాండో క్రీడను గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. అలాగే క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి



**వేముల మేజర్ న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భూమయ్యగారిపల్లె గ్రామము లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమము నిర్వహించి నిల్వ నీటిలో లార్వా నిర్మూలన కొరకు అబేట్ పిచికారి చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రజలకు మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవడం, దోమల పెరుగుదల నివారణకుపాటించవలసినచర్యల గురించి,వివరించి ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, నీటి నిల్వలను ఖాళీ చేసి, దోమల పెరుగు దలను అరికట్టాలని, రాత్రి పూట తప్పని సరిగా దోమతెరాలు వాడాలి అనిదోమలు మంచినీటిలోనే గుడ్లు పెడతాయిఅని,డెంగ్యూ దోమపగటిపూటనే కూడుతాయి అని సిద్దయ్య తెలియజేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రమేష్ ఆరోగ్య కార్యకర్తలు, శ్రీనివాసులు,కుసిదా,ఆశాకార్యకర్తభారతి పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ పరీక్షలో మోటకట్ల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

▪ జాతీయ ఉపకార వేతనాలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక ▪ ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ వెల్లడి



**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్** : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాల పరీక్షలో మోటకట్ల హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని చప్పిడి పద్మజ తెలిపారు. శుక్రవారం ఉదయం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బరినేపల్లి చందు, తుమ్మ చెట్ల సంధ్య శ్రీ, చెల్లా స్నేహంజలి అనే ముగ్గురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులందరికీ ప్రతి సంవత్సరం రూ. 12 వేల చొప్పున 9వ తరగతి నుండి 12 వ తరగతి వరకు నాలుగేళ్లపాటు ఒక్కో విద్యార్థికి రూ. 48 వేల వరకు ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థులు పట్టుదలతో చదువుకోవడం వల్లనే మోటకట్ల హైస్కూల్ కు పాఠశాల చరిత్రలోనే మొట్టమొదటసారిగా ఉపకార వేతనాలు పొందడానికి అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కాలేజీలో మహిళా దినోత్సవ అవగాహన కార్యక్రమం



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్** : కడప , అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి శ్రీమతి పి. రమాదేవి ఆదేశాల మేరకు శుక్రవారం కడపలోని ఉక్కయపల్లి నర్సింగ్ కాలేజీ ఫార్మసీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురక్షిత మాతృత్వం, పిఓసిఎస్ఓ చట్టం, బాల్య వివాహాల నివారణ, మహిళల హెల్ప్‌లైన్, చైల్డ్ హెల్ప్‌లైన్, వన్ స్టాప్ సెంటర్ అందించే సేవలపై విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వన్ స్టాప్ సెంటర్ వైఎస్ఆర్ కడప జిల్లా లీగల్ కౌన్సిలర్ శ్రీమతి ఉమా దేవి, ఎస్ఐ జ్యోతి మాట్లాడుతూ గర్భధారణ, ప్రసవం మరియు ప్రసవానంతర కాలంలో మహిళలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అవసరమని తెలిపారు. అలాగే ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన ( పిఎంపి ఎంఎంవివై పథకం అర్హతలు ప్రయోజనాలపై వివరించారు. బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారంఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు పిల్లలు ఉపయోగించుకునేందుకు మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హింసకు గురైన మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా న్యాయ సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మహిళల భద్రత, బాలల హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించబడింది. కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్** : కడప గవర్నమెంట్ మెడికల్ కాలేజీలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజీ విభాగంలో విశిష్ట సేవలందించిన ప్రభుత్వ వైద్య కళాశాల మరియు ఆసుపత్రి గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్వరమ్మ గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, ఆరోగ్యంసమాజంలో మహిళల పాత్రపై ప్రముఖులు ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం పాటలు, నృత్యాలు, నాటక ప్రదర్శనలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ నాగ శ్రీలత, డాక్టర్ ఆర్.ఆర్. మనోజ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువలా శివపార్వతుల కళ్యాణం

– ఘనంగా శ్రీ అంకమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం

– పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : స్థానిక నడివురిలో వెలసిన శ్రీ మహా అంకమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం ఆదిదంపతులైన శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగాజరిగింది. తొలుత అమ్మవారికి పంచామృతాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. అర్చకుల చేత వేదమంత్రాలు, శత సహస్రనామాలతో అమ్మవారికి విశేషంగా కుంకుమ పూజ చేశారు. శ్రీ అంకమ్మ తల్లిని ప్రత్యేక పూలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల చేత సామూహిక కుంకుమ పూజలను చేయించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నులారా శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు. దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గణపతి పూజతో ప్రారంభమై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి ఆది దంపతులైన శ్రీ శివపార్వతుల గ్రామోత్సవంతో ఉత్సవం ముగిసింది. మహిళల కోలాటం, తాళాల భజన భక్తులను అలరించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పదవ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీలోని సెంటెన్స్ స్కూల్ నందు టీజే ఫౌండేషన్ తరపున టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్‌రెడ్డి పదవతరగతివిద్యార్థులకువిద్యాసామాగ్రిని సమకూర్చడం జరిగింది మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చాలా శ్రద్ధగా పరీక్షలు రాయాలని మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులకు తగుసూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది తరుణ్‌మనోహర్‌ప్రకాశంశ్యామ్‌శివరామ్‌ఫయాజ్ షైక్ అక్రమ్‌పాల్గొన్నారు

# విజ్ఞాన వారోత్సవాలలో నల్లపురెడ్డిపల్లె విద్యార్థుల ప్రతిభా



**పెనగలూరు మేజర్‌న్యూస్** : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్ర శిక్ష, అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న "విజ్ఞాన వారోత్సవాల" ముగింపు కార్యక్రమం ఈరోజు రాయచోటిలోని డైట్ కాలేజీలో ఘనంగా జరిగింది అని ఈ వేడుకల్లో జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నల్లపురెడ్డిపల్లె విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారుఅని సెమినార్ పోటీలు (అంశం: నిత్యజీవితంలో విజ్ఞాన శాస్త్రం):లాస్య (7వ తరగతి): సెకండరీ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది. ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బహుమతులు సాధించిన వారు మోక్షిత (5వ తరగతి): ప్రైమరీ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. క్విజ్ పోటీలు (అంశం: సైన్స్ అభివృద్ధిలో మహిళల పాత్ర): సంజన (8వ తరగతి): జిల్లా స్థాయిలో తృతీయ బహుమతిసాధించింది. ఈ సందర్భంగా . పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని, నల్లపురెడ్డిపల్లె విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభ గర్వకారణమని అభినందించారు.

# జనసేన పార్టీ సభ్యత్వంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి




### జనసేన నాయకులు తుంగ రమణయ్య

**కడపటౌన్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు కులాలకు మతాలకు వర్గాలకు తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని జనసేన నాయకుడు తుంగ రమణయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని 9 వ డివిజన్ ఎన్జీవో కాలనీలో ఉన్న విశ్వప్రగతి చిట్స్ కార్యాలయం వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు అనగానే చాలామందికి అధికారమే గుర్తుకు వస్తుంది. కానీ కొన్ని ఉద్యమాలు మాత్రం అధికారానికి మించి సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో పుడతాయన్నారు. అలాంటి ఉద్యమాల్లో ఒకటి జనసేనపార్టీ అన్నారు. ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయాన్ని ప్రజా సేవగా చూడాలని మా నాయకుడు ఎప్పటికప్పుడు చెబుతూ వస్తున్నారన్నారు."ఉద్యమి" అనే పదం చాలా గొప్ప అర్థాన్ని కలిగిఉందన్నారు. ఒక ఉద్యమంలో తన వంతు పాత్రపోషిస్తూ సమాజానికి మేలు చేసే వ్యక్తినే ఉద్యమిఅంటార న్నారు. జనసేన పార్టీలో కేవలం నాయకులే కాదు ,గ్రామాల్లోపనిచేసేకార్యకర్తలనుండి పార్టీ అధినేత వరకు అందరూఉద్యములుగానేపరిగణించ బడతా రు. ఓటువేసేఓటర్ అయినా,సేవా కార్యక్రమాల్లో పాల్గొనేయువకుడుఅయినా,సమస్యలపై స్పందించే కార్యకర్తఅయినా -ప్రజలకోసం నిలబడే ప్రతి ఒక్కరూఉద్యములే.అన్నారు. కార్యక్రమంలో ఉంగరాల విజయ్,తోటసుమన్, తిరుమల శెట్టి సిద్దు ,గురుశేఖర్,ఇతరజనసేనకార్యకర్తలు పాల్గొన్నారు.

# ముజీబ్ నగర్ మస్జిద్ - ఎ - ఫాతిమాలో ప్రత్యేక ప్రార్థనలు

### - హాజరైన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారం ప్రార్థనలకు ఎంతో పవిత్రమైనదని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.పవిత్ర శుక్రవారం మదనపల్లె ముజీబ్ నగర్ మస్జిద్ - ఎ - ఫాతిమాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు మత ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు,వైయస్సార్సిపి నాయకులు నిస్సార్ అహమ్మద్‌కు స్వాగతం పలికారు.స్థానికులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో వచ్చే శుక్రవారాలకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు.పవిత్రమైన రోజులలో ముస్లింలు ప్రత్యేక నమాజ్ చేసి,ఖురాన్ పఠిస్తూ, దానధర్మాలుచేస్తారని,ఖురాన్ ఉద్భవించిన రంజాన్ నెలలో ప్రతి ముస్లిం విధిగా ప్రార్థనలు చేస్తూ ఉపవాసం (రోజా) ఉండి,ఇఫ్తార్‌తో ఉపవాస విరమణ చేస్తారని వివరించారు.ఇస్లాంలో శుక్రవారం వారంలోనే అత్యంత పవిత్రమైన రోజు అని జుమా నమాజ్ కోసం మసీదుల్లో ప్రార్థనలు,పేదలకు దానధర్మాలు (జకాత్) చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని నమ్ముతారన్నారు.రంజాన్ నెలలో ఉపవాసం,ప్రత్యేక ప్రార్థనలు (తరావీహ్) ఆత్మ శుద్ధికి మార్గంగా భావిస్తారని వివరించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు ముతవలి మస్తాన్, సికిందర్, ఫక్రుద్దీన్,మౌలా,సయ్యద్ బాషా,నౌషాద్, జావేద్, యాసీన్,యూనస్,షానవాజ్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),జైనుద్దీన్,సత్తార్,సాదిక్,జబీవుల్లా,హబీబ్,నజీర్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

# రామనపల్లిలో టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని రామనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై ) పథకం కింద టైలరింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కేవీఐసి ) స్టేట్ డైరెక్టర్ డా.ఎస్.గ్రీవ్ విజయవాడ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఎల్.ఎన్.మూర్తి పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.ఎల్.ఎన్. మూర్తి మాట్లాడుతూ కేవీఐసి గ్రామోద్యోగ్ వికాస్ యోజన కింద సాంప్రదాయ గ్రామీణ చేతివృత్తుల వారిని గుర్తించి వారికి వివిధ చేతివృత్తులలో శిక్షణ అందించి ఆదాయం పెంచేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా శిక్షణ పొందిన వారు



ఆధునిక పద్ధతులు, మెరుగైన పరికరాలు (కుట్టు మెషిన్) ఉపయోగించి తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం పొందగలరని చెప్పారు.శిక్షణ పూర్తి చేసిన వారికి మెరుగైన కుట్టు మెషిన్ అంద జేయనున్నట్లుతెలిపారు.ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.జనార్ధనం, డీఆర్‌డీఏ అసిస్టెంట్‌ప్రాజెక్ట్‌డైరెక్టర్‌వి.వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి పి.శైలజ హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు చేతి వృత్తులు,స్వయం ఉపాధి అవకాశాలపై అవగా హన కల్పించారు. ఇంటి నుంచే ఉపాధి పొందే విధానాలపై సూచనలు చేశారు.సంగమిత్ర సేవా ఖాదీ అండ్ రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ (పల్లికోన,బాపట్ల జిల్లా) సెక్రటరీ కామేశ్వరరావు, మొరగుడి ఖాదీ వీవర్స్ఇండస్ట్రియల్‌కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ బి.గురుస్వామి పాల్గొని టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 20 మంది పాల్గొంటు న్నారు.ఈకార్యక్రమంలో కే.సీ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ చైర్మన్ తడిగొట్ల వెంకట సుబ్బా రెడ్డి (బుజ్జన్న), రామనపల్లి సర్పంచ్ దీపం స్వప్నిక,లేవాకుసుబ్బారెడ్డి, లక్కిరెడ్డి తులసమ్మ, మాజీసర్పంచ్‌లక్ష్మి,ఎపియం వెంకటేష్, రామనపల్లి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోటీ తత్వంతోనే ప్రగతి సాధ్యం

▪ విద్యార్థులలోని నైపుణ్యాలను వెలికి తీయడానికే విజ్ఞాన వారోత్సవాలు ▪ సమగ్ర శిక్ష ఏపీసి డాక్టర్ అనురాధ వెల్లడి



**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను వెలికితీయడానికే విజ్ఞాన వారోత్సవాలు నిర్వహించామని అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ అనురాధ అన్నారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాల నందు శుక్రవారం విజ్ఞాన వారోత్సవాల జిల్లా పోటీలను జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం పెరిగినప్పుడే వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుందని అన్నారు. రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస రావు పిలుపుమేరకు అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారం రోజులపాటు విజ్ఞాన వారోత్సవాలు నిర్వహించామన్నారు. శాస్త్ర రంగంలోమహిళల పాత్ర అను ఇతివృత్తం ఆధారంగా విద్యార్థులకు సెమినార్,క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, శాస్త్రవేత్తల వస్త్రధారణ పోటీలను నిర్వహించామన్నారు. జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ఎంతోఆసక్తిగాఈపోటీలలో పాల్గొన్నారని అన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొన్నప్పుడే విద్యార్థులలో సంపూర్ణ మూర్తిమత్వ వికాసం జరుగుతుందన్నారు.విజేతలకుమేమెంటో,ధ్రువీకరణ పత్రము,



బహుమతులను ప్రదానం చేశారు. శాస్త్రవేత్తల వస్త్రధారణలలో వచ్చిన విద్యార్థులు పలువురిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ ఏ ఎం ఓ అసదుల్లా, డైట్ అధ్యాపకులు రెడ్డప్ప రెడ్డి, యుగంధర్, నిర్మల, ఆప్ కాస్ట్ జిల్లా కోఆర్డినేటర్ రవిశంకర్ రెడ్డి, ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ శివ లక్ష్మి,జీవశాస్త్ర ఫోరం అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - పెద్దసంఖ్యలో పాల్గొన్న అభిమానులు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆయన నివాస గృహంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌కటింగ్ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకుతినిపించారు.ఈసందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ తమఅభిమాననేత జన్మదినవేడుకలనుఘనంగానిర్వహించినట్లు వెల్లడించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలోపెద్దసంఖ్యలోఅభిమానులు,నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని సి.ఐ చిన్న పెద్దయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, మహిళల భద్రత, పోక్సో చట్టం, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్ల పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ గురించి అవగాహన కల్పించారు.

# మహాభారత యజ్ఞానికి సర్పంచ్ విరాళం



**కలికిరి మేజర్ న్యూస్ :** మహాభారత యజ్ఞనికి సర్పంచ్ రెడ్డి రామ్ 6500 విరాళం అందించినట్లు తెలిపారు. కలికిరి మండలంలోని మరికుంటపల్లి పంచాయతీ మేడికుర్తి క్రాస్ వద్ద జరుగుచున్న మహాభారత యజ్ఞానికి శుక్రవారం నాడు జరిగిన ఘట్టం ద్రౌపదీ కళ్యాణం కు మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రామ్ ఆయన సతీమణి ఏ మంజు వాణిలు ఉభయ దారులుగా వ్యవహరించి అక్షరాల 6,500 నగదు విరాళంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా హరిదాసు ఉషారాణికి పసుపు కుంకుమ తాంబూలం 516 రూపాయల నగదు విరాళంగా ఇవ్వడం జరిగింది. దీంతో మహాభారతం ద్రౌపది కళ్యాణం కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# కోట పోలేరమ్మ దేవస్థాన బొడ్డురాయి పునః ప్రతిష్ట

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని రంపాడు రోడ్డులో వెలసిన కోట పోలేరమ్మ దేవస్థానం సంబంధించి పట్టణంలోని మెయిన్ రోడ్డులో బొడ్డురాయిని శుక్రవారం పునః ప్రతిష్టించారు. గతంలో ఇక్కడ ఉన్న ఉన్న బొడ్డు రాయి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్నందున ఆ రాయిని తీసి మరల నూతనంగా చేయించి శుక్రవారం గ్రామస్తుల సమక్షంలో పండితుల వేదమంత్రాలతో పునః ప్రతిష్ట చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పోరమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్, పోలేరమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు బొల్లు రవికుమార్, సంఘు వీరయ్య, అమ్మవారి శాల దేవస్థానం అధ్యక్షులు ప్రసాద్,నీటిసంఘ చైర్మన్ తోటావెంకటయ్య,మాధవి క్లాత్ షోరూం తులసి సుధాకర్, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు షరీఫ్, బొల్లు నాగయ్య, రైస్ మిల్ రామ్మోహన గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.



## నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు పట్టణం కడప రోడ్డు లోని కొత్త సాయిబాబా గుడి వద్ద నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం చలివేంద్రం ఏర్పాటుచేశారు. గత 5సంవత్సరాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వేసవికాలం ప్రారంభం అయిన సందర్భంగా ప్రయాణికుల, పాదచారుల దాహం తీర్చడానికి నేస్తం సేవా సంస్థ ద్వారా మైదుకూరు మండలం గుంటూరు కొట్టాలకు చెందిన కీ“శే“ ముడమాల చెన్నారెడ్డి,కీ“శే“ ముడమాల లక్ష్మీకల్యాణిజ్ఞాపకార్థంవారి తండ్రి ముడమాల చెన్నకేశవరెడ్డి(తవుడు వ్యాపారం) సహాయ సహకారాలతో కొత్త సాయిబాబా గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. వారికి, వారి కుటుంబ సభ్యులకు నేస్తం సేవా సంస్థ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, వన్నెం పల్లె ఉపేంద్ర కుమార్, ముడమాల చెన్నకేశవరెడ్డి,కళ్ళమల్ల రమణ,తిమ్మిశెట్టి శ్రీకాంత్,సాయి బాబాగుడిపూజారి శ్రీరామ్ పండు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల జూనియర్ కళాశాలలో స్కౌట్ విద్యార్థులకు శుక్రవారం యూనిఫామ్ (ఏకరూప దుస్తులు) పంపిణీ చేశారు. స్కౌట్ మాస్టర్, బోటనీ లెక్చరర్ నాగిశెట్టి లక్ష్మీ నారాయణ విద్యార్థులకు 20వేల రూపాయల విలువ చేసే ఫ్యాంటు, షర్టు, విజిల్, టోపీ, బెల్టు, స్కార్ఫ్ లను అందించారు. ప్రధా నోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాయచోటి డిప్యూటీ డిఇఓ లంకాయ గారి నాగయ్య, మండల విద్యాశాఖ అధికారి -2 అనంతకృష్ణ ల చేతుల మీదుగా ఆయన ఈ పంపిణీ కార్యక్ర మం చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ తనసొంతనిధులతోవిద్యార్థులకుస్కౌట్‌యూనిఫామ్ అందించడం సంతోషించదగ్గ విషయమని, ఆయనసేవలనుకొనియాడి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన 6, 7. 8 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదానికి గురైన అరటి తోట



**పులివెందల మేజర్ న్యూస్ :** పులివెందుల సమీపంలో ముదిగుబ్బ రూట్‌లో శివ వైన్ షాప్ వెనకవైపున ఉన్న అరటి తోట శుక్రవారం భారీ అగ్ని ప్రమాదానికి గురైంది. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి ఉం డవచ్చు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అక్కడికి చేరుకున్న పంట యజమాని నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు రాజారెడ్డి 10 లక్షల నష్టం జరిగిందని అన్నారు

## వివాహ వేడుకలో అభినయ్ రెడ్డి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోటలో గురువారం రాత్రి జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తనయుడు అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. బి.కొత్తకోట పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు తుమ్మగింజల జనార్ధన్ వివాహ వేడుకకు,బాలసానివారిపల్లికి చెందిన వైఎస్ ఆర్సీపీనాయకుడు రవికుమార్తె వివాహానికి హాజరైవధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్, వైయస్సార్సీపి టౌన్ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, హౌసింగ్ సొసైటీ ఉపా ధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,మాజీసచివాలయంకన్వీనర్ గుమ్మడికాయల చాంద్ భాష, వైయస్సార్సీపి జిల్లా ప్రచారకార్యదర్శి అయూబ్ భాష,వైసిపినాయకులు సంపత్‌కోట మహమ్మద్‌సాదిక్, బీసీకాలనీ బావజన్, బాంబేమోదిన్,సాయి,సద్దాం పాల్గొన్నారు.



## ఋతుచక్ర, పరిశుభ్రత గురించి కిశోర బాలికలకు అవగాహన

– సిహెచ్‌ఓ హరి చందన, ఏఎన్ఎం చంద్రకళ , మహిళా పోలీస్ సుమలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కిషోర్ బాలికలకు పరిశుభ్రత గురించి క్లుప్తంగా వివరించిన సచివాలయ సిహెచ్‌ఓ హరిచందన, ఏఎన్ఎం చంద్రకళ, మహిళా పోలీస్ సుమలత లు పేర్కొన్నారు.శుక్రవారం దువ్వూరు మండలంలోని చిన్న సింగన పల్లె , గొల్లపల్లె, ఎల్లాల కొట్టాలు గ్రామలలో ఫీర్ ఎజ్ కెటర్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఋతు చక్ర పరిశుభ్రత రోజు గురించి బాల బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిచందన,చంద్రకళ, సుమలత లు మాట్లాడుతూ మహిళలకు ప్రతినెల రుతుస్రావం అనేదిసర్వసాధారణం ఋతుక్రమం అనేది ఆడవారి జీవితంలో జరిగే ఒక సహజమైన ఆరోగ్యకరమైన సంఘటన అయితే నెలసరి సమయంలో పాటించవలసిన పరిశుభ్రత గురించి చాలామందికి అవగాహన ఉండదు . కొన్ని ప్రాంతాలలో పాడ్స్ కూడా అందుబాటులో ఉండవు ఇది కాకుండా నెలసరి సమయంలో ఆడవారిని అంటరాని వారిలా చూడటం కొన్ని మూఢనమ్మకాలను పాటించడం కూడా చాలా చోట్ల ఇప్పటికి గమనించవచ్చు ఈ సమయంలో వారు సరైన పరిశుభ్రతవారినిఅంటూవ్యాధుల నుంచి రక్షిస్తుంది ఇతర అనారోగ్యాలు దరిచేరకుండా ఉంటాయి అయితే చాలామంది స్త్రీలు ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటారు. కావున బాల బాలికలు బాల్య వివాహాలపై కూడా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బాల సుబ్బమ్మ,అరుణ, బాల బాలికలు పాల్గొన్నారు

## కుక్కలు, పందుల బెడద నివారించాలి

–కాలభైరవ న్యాయ పరిరక్షణ సేవా సంఘం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపాలిటీలో వీధి కుక్కలు పందుల బెడదను అరికట్టాలని కాలభైరవ న్యాయ పరిరక్షణ సేవా సంఘం సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కలు స్వైర వ్యవహారం చేస్తూ ప్రజలను కరుస్తున్నాయని, పందులు వీధుల్లోకి వస్తున్నాయని అన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాలలో వీధి కుక్కలు, పందుల వలన చాలామంది ప్రజలుగాయపడుతున్నారని అన్నారు. సుందరయ్య నగర్, షాదీ ఖానా ప్రాంతాలలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉన్నదని తెలిపారు. మున్సిపల్ అధికారులు కుక్కలు, పందుల నివారణకు తగు చర్యలుతీసుకోవాలనివారుకోరారు. కార్యక్ర మంలో కాలభైరవ న్యాయ పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులు రెడ్డయ్య, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, కోశాధికారినాగయ్యలతోపాటుఇతరులు పాల్గొన్నారు.

## జేఏసీ రథసారధులుగా సి.రెడ్డిశేఖర్,పోకల మధుసూదన ఎంపిక

– రాష్ట్ర జేఏసి ఆదేశాలను అమలు చేస్తామని స్పష్టం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీ జేఏసీ మదనపల్లి యూనిట్ ఛైర్మనుగా సి.రెడ్డిశేఖర్, జనరల్ సెక్రటరీ పోకల మధుసూదన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేడు మదనపల్లి ఎన్జీవో హోం నందు జరిగిన కార్యవర్గ సమావేశంలో మదనపల్లి యూనిట్ జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.కో – చైర్మన్లుగా ఎం.శివ ప్రసాద్,నరసింహారెడ్డి,రవి ప్రకాష్, నరసింహులు,విజయ్ కుమార్, చలపతి, మధురవాణి,జి.నాగరాజు,విజయ్ కుమార్ రెడ్డి, ఆర్థికకార్యదర్శిగా శశి శేఖర్,ఉపాధ్యక్షులుగా బి.టి. నరసింహులు ,కె.హేమలత, ఎమ్.అశోక్, భాస్కర్, బి.వెంకటరమణ,రాజేశ్వరి,రెడ్డెప్ప రెడ్డి, రమాదేవి, రామ చంద్రారెడ్డి, గిరివర్ధన్ నాయుడు, మోహన్ రెడ్డి,సుధాకర్,ఎన్.విజయ్ కుమార్ రెడ్డి,చిన్నప్ప జాయింట్‌సెక్రటరీలుగాసి.భాస్కర్‌రెడ్డి, ఎం.వెంకటరమణ,లీలావతి,శేఖర్‌రెడ్డి,రవీంద్ర, గోపాల్, టి. నాగరాజ,ఆనంద రెడ్డి,విద్యాధర రావు,కే.విజయ, మోహన్, పి.వెంకటయ్య, రవి నాయక్ ఒక్కొక్క ఉద్యోగ సంఘం నుండి ఒక్కొక్కరిని కార్యవర్గంలోకి తీసుకోవడమైంది.నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏపీ జేఏసీ పిలుపు మేరకుఏ కార్యక్రమమైనా మదనపల్లిలో విజయవంతం చేస్తా_మన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కులకోసం,ఉద్యోగులకురావలసిన న్యాయమైనప్రయోజనాలకోసం పోరాడుతామన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన కొల్లె వేణుగోపాల్ (జెసిబి వేణు)

– స్వయంగా పరిచయం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మదనపల్లి నియోజకవర్గం,పొన్నీటిపాళ్యం పంచాయతీకి చెందిన తెలుగుదేశం నేత కొల్లె వేణుగోపాల్ (జెసిబి వేణు) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుతం అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల విరామ సమయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యమంత్రికి జెసిబి వేణును స్వయంగా పరిచయం చేశారు. తెలుగు దేశం పార్టీకి జెసిబి వేణు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే సీఎంకు వివరించగా ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే విజనరీ ముఖ్యమంత్రి పేరు గాంచిన చంద్రబాబును కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.సీఎం మాటతీరు,హుందాతనం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. అదే విధంగా నన్ను ఎంతో ఆప్యాయంగా పలకరించడం ఎప్పటికీ మర్చిపోలేనన్నారు.ఆయన సూచనలు,సలహాలు రాజకీయంగా తనకు ఎంతో దోహదపడతాయన్నారు.ఎమ్మెల్యేతోకలిసి సమిష్టిగా పనిచేసి నూతన జిల్లా కేంద్రమైన మదన పల్లె అభివృద్ధికి బాటలు వేయాలని సూచిం చారన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా అసెంబ్లీలో మదనపల్లె అభివృద్ధికోసంతగినన్ని నిధులు మంజూరు చేయాలని,పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గళం వినిపించడం ప్రశంసనీయమనికొనియాడారు.ఎమ్మెల్యే సారథ్యంలోమదనపల్లె గణనీయమైనా అభివృద్ధి సాధించడం ఖాయమని వేణు ధీమా వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్;** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ జిల్లా డి.ఎం. హెచ్.ఓతిరుపతి వారి ఆదేశాల మేరకు పుల్లంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక వైద్యుడు డా. ఎస్. శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మండల పరిధిలో పని చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలకు బీపీ, డయాబెటిస్, హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడటం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వైద్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. ఎస్. శేఖర్ మాట్లాడుతూ జాతీయ మహిళా దినోత్సవం మహిళల సాధికారత, వారి హక్కులు మరియు సమాజంలో వారి పాత్రను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని సూచించారు. ముఖ్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో తల్లి–శిశు సంక్షేమ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యుడు డా. మనోజ్ చంద్ర, కంటి వైద్యుడు డా. పి. ఓబులేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తంబళ్లపల్లెకు మహర్దశ... కోటిరూపాయలతో అభివృద్ధి పనులు..



డ్వామా పీడీ వెంకటరత్నం...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంతో పాటు పరసతోపు పంచాయతీలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులతో తంబళ్లపల్లెకు మహర్దశ పట్టనున్నట్లు డ్వామా పీడీ వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె ఆర్టీసీ బస్టాండ్ కాలనీ సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2047 విజన్ లో భాగంగా రూ 70 లక్షలతో తొలివిడతగా బస్టాండ్ కాలనీ, శ్రీనివాస కాలనీ, ఇట్నే వారి పల్లి కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు శరవేగంగా జరగడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మాణాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తి చేయడానికి చొరవ చూపిస్తున్నట్లు చెప్పారు. సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు నాణ్యత లోపం లేకుండా స్థానిక ప్రజల సమన్వయంతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీలో కోనేరు మరమ్మతు పనులు వేగవంతం చేసి కోనేరు సర్వాంగ సుందరంగా తయారు చేయాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ డిఇ మునిరాజ్, ఏఈ వెంకటరమణ, అభివృద్ధి పనుల స్పెషలాఫీసర్ రెడ్డప్ప, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టి ఏ బాలగంగాధర్, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, ఐసుల కృష్ణ, 20 47 విజన్ సభ్యులు రమణమ్మ, తిప్పమ్మ, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి ఒజ సతీశ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. పులివెందుల మున్సిపల్ ఛైర్మన్. వల్లెపు వం ప్రసాద్. రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఒతురు రసూల్ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి కోఆప్షన్ నెంబర్ చంద్రమౌళి వైకాపా నాయకులు పద్మనాభం రెడ్డి జెండామను వీధి మున్నా. అజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# కడపలో విజయవంతంగా అరుదైన శస్త్ర చికిత్స



▪ 5 కేజీల క్యాన్సర్ గడ్డ తొలగింపు ▪ ప్రముఖ వైద్యులు డా.వంశీ విహారి,డా.సాయి చరిత

**కడప టౌన్,మేజర్ న్యూస్ :** కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ని ద్వారక హోటల్ వెనకవైపు ఉన్న కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైందని ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ వంశీ విహారి, ప్రముఖ స్త్రీ వ్యాధులు, గర్భకోశ నిపుణురాలు డాక్టర్ సాయి చరిత లు తెలిపారు. శుక్రవారం కడప మల్టీస్పెషాలిటీ హాస్పటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైదుకూరు పట్టణానికి చెందిన వెంకట రమణమ్మ (55) అనే మహిళకు గత ఏడాదికాలంగా కడుపులో క్యాన్సర్ గడ్డతో బాధ పడుతూ ఉండేదని అన్నారు. జబ్బును నయం చేసుకునేందుకు వారు అనేక హాస్పిటల్లకు తిరిగినా ఉపయోగం లేకపోవడంతో గత మూడు రోజులు క్రితం తమ హాస్పిటల్ కి రావడం జరిగిందన్నారు. అయితే పేషెంట్ కు వైద్య పరీక్షల అనంతరం సర్జికల్ టీం ద్వారా ఆధునిక టెక్నాలజీతో ఐదు కేజీలగడ్డనుతొలగించడం జరిగిందని వారు స్పష్టం చేశారు. తొలగించిన గడ్డ సుమారు 34 సెంటీమీటర్లు ఉన్నదని చెప్పారు. ఈ అరుదైన శస్త్ర విజయవంతం కావడంతో తమకెంతో సంతృప్తి నిచ్చిందన్నారు. తమ హాస్పిటల్ నందు ఎలాంటి ఆపరేషన్ లైనా చేయడం జరుగుతుందన్నారు ఉమ్మడి కడప జిల్లాలోని ప్రజలు దూరప్రాంతాలకు వెళ్ళనవసరంలేదని తమహాస్పిటల్‌లోఎలాంటి సర్జరీలైన చేయడంజరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు

నాకు పునర్జన్మనిచ్చారు : వెంకట రమణమ్మ

క్యాన్సర్ వ్యాధితో తాను చనిపోతానని అనుకున్న సమయంలో డాక్టర్ వంశీ విహారి, డాక్టర్ సాయి చరిత లు నాకు పునర్జన్మని ఇచ్చారు.
గత సంవత్సరం కాలంగా నేను అనారోగ్యంతో బాధపడుతూ ఉండే దానిని కడుపులో గడ్డ పెరిగి భరించలేని నొప్పి ఉండేది. ఎన్ని ఆసుపత్రులు తిరిగిన జబ్బు నయం కాలేదు. కడప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు గత మూడు రోజుల క్రితం వచ్చాను. నాకు కడుపులో ఉన్న క్యాన్సర్ గడ్డను డాక్టర్లు సునాయి సంఘా తొలగించి నాకు పునర్జన్మనిచ్చారు. నాకు ఆపరేషన్ చేసిన వైద్యులకు వైద్య సిబ్బందికి రుణపడి ఉంటాను?



# ప్రజలు సొంత వైద్యం చేసుకుంటే ప్రమాదకరం



మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహ రెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వైద్యుని అనుమతి లేకుండా మీ ఆరోగ్య సమస్యలకు సొంతంగా మందులు తీసుకోవడం ప్రమాదకరమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలంలో పాపిరెడ్డి పల్లెలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే నిర్వహించి, లార్వా ఉన్నచోట నీటిని పడవేయించి , తొట్లు, డ్రమ్ములు, కూలర్లు, ఫ్రిజ్జులు శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. దోమల నివారణ చర్యలు తీసుకోవాలంటూ, వీధులలో ర్యాలీని నిర్వహించారు. దోమల నివారణ చర్యలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. మినరల్ వాటర్ త్రాగకుండా ఉన్న నీటిని కాచి ,వడగట్టి త్రాగడం వలన ఆరోగ్యకరమన్నారు. 104, 108 ,విలేజ్ హెల్త్ క్లినిక్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా ప్రజలు మెరుగైన చికిత్స పొందాలన్నారు. ప్రజలు సుదూర ప్రాంతాలకు పోకుండా, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపు నిర్వహించి, వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందేటట్లు చేస్తున్నా మన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పోయి వేల రూపాయలను పోగొట్టుకోవద్దన్నారు.ఈ కార్యక్ర మంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ , ఏఎన్ఎంలు వాణి, మహాలక్ష్మి, వైద్యసిబ్బందివెంకటలక్ష్మి, కామాక్షి లు పాల్గొన్నారు.

# జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లాలో జీవశాస్త్రంలో విశేష సేవలు అందించిన జీవశాస్త్ర ఉపాధ్యాయులకు బయాలజీ టీచర్ ఫోరం తరఫున ఘనంగా సన్మానించామని ఫోరం జిల్లా అధ్యక్షులు బాబా పక్రుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ నాయక్ తెలిపారు. రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం జీవశాస్త్ర ఫోరం సభ్యుల సమావేశం నిర్వహించామని వారు తెలిపారు. ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా నలుమూలల నుండి జీవశాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సైన్స్ లో 100 శాతంఉత్తీర్ణత సాధించేటట్లు జీవ శాస్త్ర ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులలో బోధన నైపుణ్యాల మెరుగుదలకు కృషి చేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఫోరం అభివృద్ధికి మిగిలిన ఉపాధ్యా యులంతా సహకరించి వృతి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లాలో జీవశాస్త్ర అభివృద్ధికి కృషిచేసిన ఓబుల్ రెడ్డి,రవి శంకర్ రెడ్డి,శివలక్ష్మి, బాబా ఫక్రుద్దీన్,రంజిత్ నాయక్,శ్రీనివాసులు, సిబక్తుర్ రెహమాన్, శివ నారాయణ గౌడ్, రెడ్డి రాధా, రమాదేవి, సుభాషినిలను దుశ్యాలువ, మెమెంటో, పూలమాలతో సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ,డైట్ ఇన్చార్జి ప్రిన్స్ మడితాటి నరసింహారెడ్డి ఘనంగా సన్మానించారు.



# బీసీ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంపు

ఉమ్మడి కడప జిల్లా కన్వీనర్ రామకృష్ణారెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విజయవాడ క్రింద పనిచేస్తున్న బాలికలకు గల నందలూరు, వనిపెంట, తొండూరు మరియు బాలురకు గలకమలాపురం, జమ్మలమడుగు గురుకులాల్లో ఐదవ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ సీట్ల ప్రవేశాలకు గాను ఆఖరు తేదీని 04-03-2026 నుండి 12-03-2026 వరకు పెంచడమైనది కావున mjpapbcwreis.apcfss.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఉమ్మడి కడప జిల్లా కన్వీనర్ కెవిఎస్ రామకృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు.

# కోటక్ లైఫ్‌లో ఉద్యోగ అవకాశాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక గాంధీ రోడ్డులోని కొటక్ లైఫ్ నందు ఉద్యోగ అవకాశాలు కలవని ఎల్ఈఓ ఏజెన్సీ పార్టనర్ పర్లపాడు గౌరీ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ క్వాలిఫికేషన్ తో ఏజెన్సీ పార్ట్నర్ మరియు ఇంటర్మీడియట్ క్వాలిఫికేషన్ తో ఏజెన్సీ అడ్వైజర్ పోస్టులు కలవని, దీనికి సంబంధించి నేడు ఉదయం 10:30 గంటలకు ఇంటర్వ్యూలు కలవని వివరించారు.ఆసక్తి కలిగిన వారు వారి యొక్క రెజ్యూమ్, ఆధార్, పాన్ కార్డ్, ఫోటో తీసుకొని కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫీస్ ను సంప్రదించగలరని సూచించారు. మరిన్ని వివరాలకు 6301225355 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

# హెచ్‌పివి టీకాను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మహిళలు హెచ్.పి.వి టీకా ను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ భారతదేశ మహిళల ఆరోగ్య రక్షణ దిశగా ఒక మహత్తర అడుగు అజ్మేర్ నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గర్భాశయ కంఠ క్యాన్సర్ నివారణ కోసం జాతీయ హెచ్.పి.వి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించడమని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అజ్మేర్‌కు చెందిన మనీషా రావత్ తొలి టీకా పొందిన వ్యక్తిగా నిలిచారని, ఈ టీకా ద్వారా మహిళలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈకీలక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన అమ్మలు, అక్కాచెల్లెళ్ల ఆరోగ్య రక్షణ కోసం ఈ సమాచారాన్ని అందరికీ చేరవేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపిపట్టణ అధ్యక్షులు వంకదారినరేంద్రరావు, బిజెపి నాయకులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు సి.వి. జయలక్ష్మి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, శివ కుమార్ యాదవ్, కార్యదర్శి మోహన్ కృష్ణ, సంజీవ్ గౌడ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 9న వైసిపి రాష్ట్ర బూత్ కమిటీ కార్యవర్గ సమావేశం



నడివీడి సుధాకర్

**నందలూరు మేజర్‌న్యూస్:** సోమవారం (9వ తేదీన) ఉదయం 9:30 గంటలకు విజయవాడలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నందు రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ కార్యవర్గంపై విధి విధానాలను నిర్ణయించుటకు రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికల బిఎల్ఈఏల నియామకం తదితర విషయాల పైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుని సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పై కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కావున రాజంపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల బూత్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గంలోని నాయకులందరూ 9న జరగబోవు సమావేశమునకు తప్పనిసరిగా హాజరు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట పార్లమెంటరీ బూత్ కమిటీ అధ్యక్షుడు నడివీధి సుధాకర్ తెలియజేశారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి



**మైదుకూరు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ దుగ్గిరెడ్డి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, మరియు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెగా జాబ్మేళలో పలు కంపెనీలు తమ ప్రాతినిధ్యాన్ని వహించగా ,ఈ జాబ్ మేళా కు సుమారు 205 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 125 మంది వివిధ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## కలసపాడు పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని కలసపాడు పోలీస్ స్టేషన్లో శుక్రవారం సాయంత్రం మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఎస్సై సుభాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ విధులు,ఎఫ్ఐఆర్లు,పలు రికార్డులు, ఖైదీలను ఉంచే లాకప్ గదులను విద్యార్థులకు చూపించారు. మరియు సైబర్ క్రైమ్, మహిళలు, బాలికల, భద్రతపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, నాగార్జున , అజారుద్దీన్, పీరయ్య,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## కోడి పందెం ఆడుతున్న ముగ్గురు అరెస్ట్

### కోడిపుంజు, నగదు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ హనుమంతు

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఎస్ఐ హనుమంతుకు రాబడిన సమాచారం మేరకు అతను తన సిబ్బంది తోటి గురువారం సాయంత్రం పోరుమామిళ్ల మండలం వెంకటరామపురం గ్రామానికి పడమర వైపున గల కంపచెట్ల వద్ద కోడిపందెంఆడుతున్నముగ్గురుజూదగాళ్లను (మరికొంత మంది పారిపోయినారు) పట్టుకొని వారి వద్ద నుండి 4,500/- నగదు ఒక కోడి పుంజును స్వాధీనపరుచుకొని వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజా దర్బార్ ద్వారా సమస్యలకు పరిష్కారం

### రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్;** ప్రజా దర్బార్ ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ప్రజల సమస్యలను జవాబుదారీగా తీసుకొని ఈ కార్యక్రమంలో వచ్చే అర్జీలను అధికారుల ద్వారా పరిష్కారం చూపుతామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలోనిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చమర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగాసమస్యలపై ప్రజలుఇచ్చినపలువినతులనుఆయన స్వీకరించారు. అదేవిధంగా సమస్యల సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి,అక్కడికక్కడే పలు సమస్యలకు పరిష్కారం చేపట్టారు.మరికొన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశించారు.కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్యనాయకులు,పాల్గొన్నారు.



## ఎంపిజే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### హాజరైన ఏఎస్పీ విభూకృష్ణ, వన్ టౌన్ సిఐ టి.వి. కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వార్ ఫంక్షన్ హాల్ నందు మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎస్పీ విభూకృష్ణ, వన్ టౌన్ సిఐ టి.వి. కొండారెడ్డి, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ ప్రొద్దుటూరు ముస్లిం సోదర, సోదరీ మణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో హిందూ, ముస్లిం అనే బేధభావం లేకుండా మత సామరస్యం పాటిస్తూ సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో వుండాలని సూచించారు. అనంతరం వన్ టౌన్ సిఐ టి.వి. కొండారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లిం సోదరులు ఈ మాసంలో ఎంతో నిష్టగా ఉపవాస దీక్షలు నిర్వహించి అల్లాహ్ పై భక్తి విశ్వాసాలు నిరూపించుకుంటారని వివరించారు. ముస్లిం సోదరులు పూర్వీకుల ఆచారాలను భావితరాలకు అందించాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను పరిగణలోకి తీసుకోకుండా మత సామరస్యంతోమెలగాలనిసూచించారు. అనంతరం పాల్గొన్న అతిథులకు పుస్తకాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఆయూబ్ ఖాన్,కడపజిల్లాఇంచార్జ్జాకీర్ ఉమ్రి, ప్రొద్దుటూరు ఇంచార్జ్ హుస్సేన్ బాషా, సభ్యులు పాల్గొన్నారు.

## నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### - శాలువతో ఘనంగా సత్కారం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వరుడి ఆలయంలో వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సతీష్ రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువ కప్పి సత్కరించారు. అలాగే నంది కాంస్య విగ్రహాన్ని బహూకరించారు. ఆ భగవంతున్ని కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ సులోచనమ్మ, పులివెందుల పురపాలక చైర్మన్ వరప్రసాద్, గండి దేవస్థానం మాజీ చెర్మన్ కృష్ణతేజ, నాయకులు గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగాల శనిగల గోదామును పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి

### - రైతుల నుంచి 2000 క్వింటాళ్ల శనిగల కొనుగోలు దళారులకు ఇవ్వకుండా ప్రభుత్వ గోదాములకు సరుకు ఇవ్వాలని సూచన



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న శనిగల గోదామును లింగాల మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాం ఇన్చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డి నుండి గోదాం నిర్వహణ, కొనుగోళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.గోదాముకు రైతులు తీసుకొచ్చిన శనిగల నాణ్యతను పరిశీలించిన ఆయన,మూటలకుట్యాగులుసక్రమంగా వేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. గోదాంకు మొత్తం ఎంత సరుకు వచ్చిందని గోదాం ఇన్చార్జ్ను ప్రశ్నించి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండల గోదాముకు ఇప్పటివరకు రైతుల నుండి సుమారు 2000 క్వింటాళ్ల శనిగలు, దాదాపు 4 వేల మూటలు వచ్చాయని ఆయన తెలి పారు. అందులో 342 బ్యాగులు ఒక లారీకి, 548 బ్యాగులు మరో లారీకి ఎత్తి మొత్తం 890 బ్యాగులను కడపకు పంపినట్లు ఆయన చెప్పారు .రైతులు పండించిన శనిగల పంటకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 5875గిట్టుబాటుధరను ప్రకటించిందని తెలిపారు. దళారులు రూ. 5300 నుంచి రూ. 5400 వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, రైతులు వారి వద్ద శనిగలు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోదాములకే శనిగలు ఇవ్వాలని రైతులకు సూచించారు.రైతులు గోదాములకు ఇచ్చిన శనిగల డబ్బులు 15 రోజుల్లో వారిబ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.

## బాధ్యతలు చేపట్టిన సిఐలు





**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాయలసీమ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సిఐలు బదిలీ చేయడం జరిగింది. పులివెందుల అర్బన్‌పోలీస్ స్టేషన్కు నంద్యాల లో పనిచేస్తున్న సీఐ శ్రీరామ్ ను పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సీతారామిరెడ్డిని రూరల్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హాజీవలిని నంద్యాలకు బదిలీ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న శాంతి లాల్ ను బదిలీ చేశారు ఈ నేపథ్యంలో వారు శుక్ర వారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల మండల పట్టణ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద స్థితిలో వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు

## ప్రభుత్వ భూముల్లో వాహనాలు ఏర్పాటు చేస్తే రిజిస్ట్రేషన్ రద్దు

### ▪ క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తాం ▪ పెనగలూరు తాహసిల్దార్ అమరేశ్వరి

**పెనగలూరు, మేజర్ న్యూస్;** ప్రభుత్వ భూముల్లో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన అటువంటి వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు, ఆక్రమణకుసహకరించిన వాహనాల రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయబడుతుందని పెనగలూరు తాహసిల్దార్ అమరేశ్వరి తెలియజేశారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉపయోగించే జెసిబి, హిటాచి, ట్రాక్టర్ అలాగే ఇతర ఎటువంటి వాహనాలను ప్రభుత్వ భూముల్లో ఉపయోగిస్తే వాటి రిజిస్ట్రేషన్ రద్దు తో పాటు వారి యజమానులపై కఠిన చర్యలు తప్పవని, అలాగే ప్రభుత్వ భూములను చదును చేసి కంచవేసి సాగు చేసేందుకు ప్రయత్నిస్తే అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు. ఎవరైనా భూములను చదును చేసేటప్పుడు తప్పనిసరిగా భూ రికార్డులను తనిఖీ చేసుకోవాలని, అలాగే రెవెన్యూ అధికారులను అడిగి అది ప్రభుత్వ భూమా, ప్రైవేటు భూమా అని నిర్ధారించుకొని ముందుకు వెళ్లాలని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె తెలియజేశారు.

# బద్వేలు తాలూకా ఏపి జేఏసీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...





### చైర్మన్ గా టి.నరసింహారెడ్డి, కన్వీనర్ గామాదన విజయ కుమార్..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి (ఏపీ జేఏసి) బద్వేలు తాలూకా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏపీ జేఏసీ సమావేశంలో తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ జెఏసి బద్వేలు తాలూకా చైర్మన్‌గా టి.నరసింహారెడ్డి (ఏపీ ఎన్జీవో), కన్వీనర్ గా మాదన విజయ కుమార్ (యుటిఎఫ్), ట్రెజరర్‌గా వి.శివరామిరెడ్డి (ఏపీ ఎన్జీవో), కో-చైర్మన్లుగా పి.వి.కృష్ణారెడ్డి (ఎస్టీయూ), ఎ.పి.సంజీవరెడ్డి (పి.ఆర్.టి.యు), ఎస్. వెంకటేశ్వర్లు (మెడికల్ అండ్ హెల్త్), కె.బ్రహ్మయ్య(పెన్షనర్స్అసోసియేషన్), కో-కన్వీనర్లుగా బి.వెంగయ్య (మెడికల్ అండ్ హెల్త్), ఎస్.జనార్ధన్(ఏపీఎస్ఆర్టీసీ), వి. వెంకటేశ్వర్లు (రెవిన్యూ),టి.ఎన్.వి.ఆర్.క్రిష్ణశర్మ (పంచాయతీ రాజ్) ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సి.బ్రహ్మానంద రెడ్డి (సచివాలయ ఉద్యోగులు) సి.కౌసర్ జహాన్ (సచివాలయం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ టి.నరసింహారెడ్డి, కన్వీనర్ మాదన విజయ కుమార్ లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పిఆర్సీ కాల వ్యవధి ముగిసి మూడేళ్లవుతున్నా నూతన పిఆర్సీని ఏర్పాటు చేయకుండా పాలకులు నిమ్మకు నీరెత్తి నట్లువ్యవహరిస్తున్నారనివిమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 9000 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా చెల్లించాల్సిన 35 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇచ్చే కరువు భత్యాన్ని సైతం సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. మూడు విడతల కరువు భత్యాన్ని సైతం పెండింగ్లో ఉంచడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్నిపునరుద్ధరిస్తా మని ఇచ్చిన హామీహామీగానేమిగిలిపోయిందన్నారు. గత ప్రభుత్వవిధానాలనే కూటమి ప్రభుత్వం సైతం కొనసాగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పెద్దలు ఇచ్చిన హామీని దృష్టిలో పెట్టుకొని తక్షణమే 12వపిఆర్సీని ఏర్పాటుచేయాలని,పిఆర్సీ అమలయ్యే వరకు 29శాతంమధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్‌చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపట్లకూటమిప్రభుత్వం స్పందించకపోతే ఏపీజేఏసీఆధ్వర్యంలోపోరాటాలకు సన్నద్ధమవుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు



# పరిసరాల పరిశుభ్రత, సరైన ఆహారపు అలవాట్లతో వ్యాధులను నివారించవచ్చు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని యం.ఎర్రబల్లి సచివాలయంలో గల గోపులాపురం గ్రామం లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ లార్వా సర్వే జరపడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోని నీటి నిల్వలను పరిశీలిస్తూ లార్వా ప్రదేశాల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేస్తూ ఇంటిలోని వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యసహాయకారి జనార్దన్ రావు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండటం మరియు అపరిశుభ్రత వల్ల దోమలు పెరిగి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, ఫైలేరియాసిస్ ఇలా అనేక వ్యాధులకు కారణమవుతాయని, ఎండ తీవ్రత కలుషిత ఆహారం,నీరు తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా



పెరగడతో స్పృహ కోల్పోవడం (వడదెబ్బ), శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం. డీహైడ్రేషన్), నీళ్లవిరేచనాలు (డయేరియా),టైఫాయిడ్ వ్యాధులు వస్తాయని. కావున ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి వారి ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం, దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో రిపెల్లెంట్లు ఉపయోగి ంచడం, పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించడం. వేసవికాలం అయినందున దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగుతూ ఉండటం. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ తీసుకోవడం,రోడ్ల పక్కన అమ్మే కట్ చేసిన పండ్లు, తెరిచి ఉంచిన ఆహార పదార్థాలను తినకుండా ఉండటం. ఎప్పటికప్పుడు తాజాగా వండిన ఆహారాన్నే తీసుకోవడం.లేత రంగులో ఉండే కాటన్ దుస్తులను ధరించడం.ఇలాగే పరిసరాల పరిశుభ్రత మరియు సరైన ఆహారపు అలవాట్లతో తగిన జాగ్రత్తలు పాటించడం ద్వారా చాలా వరకు వ్యాధులను మనం నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుబ్బలక్ష్మి, మరియు ఆశ కార్యకర్త కుమారి పాల్గొనడం జరిగింది.

# రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాలలో "విన్నర్స్ ఆర్ బిల్ట్ బై హ్యాబిట్స్" పై విద్యార్థులతో ఇంట్రాక్షన్

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక రాణి తిరుమలదేవి డిగ్రీకళాశాలలో శుక్రవారం కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సఫాలా కార్యక్రమంలో భాగంగా విన్నర్స్ ఆర్ బిల్డ్ బై హ్యాబిట్స్ పై అభిషేక్ సింగంశెట్టి విద్యార్థినీ విద్యార్థులతో ఇంట్రాక్షన్ నిర్వహించారు. జీవితంలో ఉన్నత స్థానంలో చేరాలంటే ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థిని ఆరోగ్య సంరక్షణ పట్ల క్రమశిక్షణ ఎప్పుడు కలిగి ఉంటాడో అప్పుడే తను విజయం సాధించే అవకాశం ఉంటుందని, విద్యార్థి జీవితంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తూ ఒక వయసు వచ్చేంతవరకు కాన్షియస్ లో మెదడును పనిచేయించాలని అప్పుడే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, మొబైల్ ఫోన్లకు అడిక్షన్ కాకూడదని దానివలన విలువైన సమయాన్ని నష్టపోతామని, అలాగే ఎటువంటి వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలి మరియు చుట్టుపక్కల వారితో ఎలా స్నేహభావాలను కలిగి ఉండాలో వివరించారు. తల్లిదండ్రులు గురువుల యొక్క ప్రాముఖ్యతను చాలా వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల యొక్క ప్రాముఖ్యతనువివరించారు. ఈ కార్యక్ర మంలో కళాశాలకరస్పాండెంట్‌తరుణ్ ఇంద్రశేఖర్ ,ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాంఆఫీసర్, వైస్‌ప్రిన్సిపల్ఎస్. వెంక టేశ్వర్‌రెడ్డి అధ్యాపకులుఅధ్యాపకేతరబృందం ఎన్ ఎస్-ఎస్‌వాలంటీర్స్‌విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రముఖ న్యాయవాది వెంకటరమణారెడ్డి గృహప్రవేశ మహోత్సవం

### - హాజరైన వైసిపి నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రముఖ న్యాయవాది వెంకటరమణారెడ్డి మదనపల్లె పట్టణం,ఎస్టేట్ నందు నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైకాపా ఆర్టీసీ వింగ్ రూరల్ మండల అధ్యక్షుడు,మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో ఆయన పాల్గొనితీర్థప్రసాదాలుస్వీకరించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదిగా వెంకటరమణారెడ్డి ప్రజలకు నిస్వార్థమైన న్యాయ సేవలు అందిస్తున్నార న్నారు. అందరికీ సుపరిచితుడేకాకుండా చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం ఆయనది అని ప్రశంసించారు. వారి నూతన గృహం అద్భుతంగా నిర్మించారని కొనియాడారు. న్యాయవాదులు, రాజకీయ పార్టీ నాయకులు,



ప్రజలు పెద్దఎత్తున తరలిరావడంతో నూతన గృహ పరిసరాలలో సందడి వాతావరణం నెలకొందన్నారు. అనంతరం అతిథులు,విచ్చేసిన బంధు మిత్రులకు విందు భోజనం వడ్డించారన్నారు.

# వివాహ వేడుకలో తులసి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్:** సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీ వెన్నపూస రామ మోహన్ రెడ్డీ, శ్రీమతి వెన్నపూస పద్మజ గార్ల కుమార్తె రేణుక రెడ్డికి,నంద్యాల పట్టణం వాస్తవ్యులు దుద్యాల శ్రీనివాసరెడ్డి, రమాదేవిల కుమారుడు రాహుల్ రెడ్డికి పులివెందుల ఎస్సీ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, బండారు వెంకటేశు, నామా వినయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో దాంపత్య బంధం అన్నిటికంటే ముఖ్యమైనది, పవిత్రమైనది అన్నారు. ఈ బంధానికి పెళ్లి చట్టబద్ధత,సామాజిక భద్రత కల్పిస్తుంది అన్నారు.

# నూతన వధూవరులకు ఎంపీ ఆశీర్వాదం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ఎస్సీ ఎస్సార్ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో కడపఎంపీవైఎస్అవినాష్ రెడ్డి హాజరయ్యారు. సింహాద్రిపురం మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్ వెన్నపూసరామ్మోహన్‌రెడ్డి అలియాస్ బాబురెడ్డికుమార్తె రేణుకరెడ్డి అల్లుడు రాహుల్ రెడ్డి వివాహ వేడుకలను నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకుఎంపీవైఎస్అవినాష్‌రెడ్డిహాజరైనూతన వధూవరును ఆశీర్వదించారు అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు

# ఐదుగురు జూదరుల అరెస్ట్ : రూ.24,500 నగదు స్వాధీనం

**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండపేట గ్రామం తూర్పు వైపున ఉన్న పొలాల్లో జూదం ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. జూదరుల వద్ద నుండి పేకముక్కలతో పాటు రూ.24,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జూదరుల పై కేసు నమోదు చేశామన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### విద్యుత్ డి ఈ కుళ్లాయప్ప..

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని 132/33 కెవి బద్వేల్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల పనిలో భాగంగా ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని డియి కుళాయప తెలిపారు. సబ్ స్టేషన్ మరమ్మత్తుల భాగంగా 33ఖఎడి అగ్రహారం ఫీడర్ కింద ఉన్న కొత్తచెరువు, ఐ. అగ్రహారం కమలకూరు సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని పై కన పరిచిన గ్రామాలలోవిద్యుత్ అంతరాయముకలుగుతుందనిఆయన తెలిపారు

# సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 20వ విడతసామాజిక తనిఖీ బహిరంగ సమావేశం మార్చి 10వ తేదీన సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సునీల్ కుమార్ ఏపీఓ రెడ్డి జవహర్ తెలిపారు. ఏప్రిల్ ఒకటో తేదీ 2024 సంవత్సరం నుండి మార్చి 31 2025 ఏడాది పాటు జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 26 తేదీ 2025 నుండి ఫిబ్రవరి 5 2026వ తేదీ వరకు మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి 20 విడత సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. బహిరంగ సమావేశానికి 17 గ్రామ పంచాయతీల ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని తెలియజేశారు. ఏడాది పాటు జరిగిన పనులు, గృహ నిర్మాణాలపై చర్చిస్తారని తెలిపారు.

# బి.టి.కళాశాలలో రెండోరోజుకి చేరిన స్వస్థతపై కార్యశాల

– రిసోర్స్ పర్సనుగా వ్యవహరించిన డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు జరిగతున్న స్వస్థత (వెల్నెస్ బీయింగ్) కార్యశాల రెండో రోజైన్ శుక్రవారం ఆసక్తికరంగా కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు హార్ట్ ఫుల్ నెస్ ఆర్గనైజేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యశాలకు రిసోర్స్ పర్సనుగా హార్ట్ ఫుల్ నెస్ ఆర్గనైజేషన్ నుండి విచ్చేసిన డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్ ఈ రోజు సమయపాలన, సరైన నిర్ణయం ,సరైన ప్రయత్నం అనే అంశాలు జీవితంలో విజ యానికి ఎలా సోపానాలుగా ఉప యోగపడ తాయో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చక్కగా వివరించి చెప్పారు.నిజ జీవితంలోని సంఘటన లను ఉదహరిస్తూ చేసిన ఆయన ప్రసంగం, చేయించిన ధ్యానాభ్యాసం విద్యార్థులను, అధ్యా పకులు బాగా ఆకట్టుకున్నాయి.కార్యశాలలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ గన్నవరం శ్రీదేవి,హార్ట్ ఫుల్ నెస్ ఆర్గనైజేషన్ నుండి పి.ప్రమీల, పి. సుజాత, ఎన్.రాఘవ రెడ్డి,అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి, కళాశాల అధ్యా పకులు డాక్టర్ శైలజ సి.ఎస్.డాక్టర్ శ్రీని వాస్ దేరంగ్,డాక్టర్ జి.చిన్నారెడ్డి తదితర అధ్యా పకులు పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి పరిరక్షణకు భాషోత్సవాలు దోహదం




సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ వెల్లడి

**రాయచోటి ప్రతినిధి మేజర్ న్యూస్:** సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణకు భాషోత్సవాలు ఎంతో దోహదపడతాయని సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనురాధ తెలిపారు. శుక్రవారం ఉదయం డైట్ నందు జిల్లాస్థాయి బాషోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భాష ద్వారా సంప్రదాయాలు, చరిత్ర, విలువలు తరతరాలకు చేరవేయవచ్చని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో భావవ్యక్తీకరణ, సామర్థ్యాన్ని పెంపొందించడంలో భాషోత్సవాలు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం ఈ కార్యక్రమం కోఆర్డినేటర్ ఏఏఎంఓ అసదుల్లా భాష మాట్లాడుతూ జిల్లా స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ ట్రైబల్ భాషలలో ప్రాథమిక పాఠశాలలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు భాషా పరిజ్ఞానంపై టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపిక లను అందజేయడం జరి గిందన్నారు.అనంతరం



తెలుగు భాషకు సేవ చేసినందుకు ఆర్. రెడ్డయ్య, లోక జగన్నాథ శాస్త్రి, ఇంగ్లీష్ భాషకు సేవ చేసినందుకు పద్మావతి, గంగిరెడ్డి, అలాగే ఉర్దూ భాషకు సేవ చేసినందుకు మహమ్మద్‌హాసీంని పూలమాలలతో దృశ్యాలవలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, డైట్ అధ్యాపకులు, ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు

– 16 మూటల రేషన్ బియ్యం సీజ్ : కేసులు నమోదు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణం లోని రైస్ మిల్లులకు రేషన్ బియ్యం అక్రమంగా తరలించి,సొమ్ము చేసుకుంటున్నారన్న ఫిర్యాదులపై శనివారం కడప విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ సీఐ శివన్నఆధ్వర్యంలోఅధికారులు దాడులు చేపట్టారు. స్థానిక ఎస్టేట్‌లో ఉన్న రెండు రైస్ మిల్లులపై దాడులు చేపట్టిన అధికారులు రైస్ మిల్లులలో సోదాలు చేశారు.రైస్ మిల్లులో ఉన్న బియ్యాలపై కెమికల్స్ చెల్లి పిడిఎస్ రైస్ ఉన్న ఆనవాళ్లను వెలికి తీశారు.అందులో ఒక రైస్ మిల్లులో 11 మూటలు బయటపడగా,మరో రైస్ మిల్లులో ఐదు మూటల పిడిఎస్ రైస్ బయటపడ్డాయి.సుమారు రూ. 32,000 విలువ చేసే 800 కిలోల రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ శివన్న మాట్లాడుతూ మాకు రాబడిన సమాచారం మేరకు ఎస్పీ ఆదేశాలతో మదనపల్లెలోని రెండు రైస్ మిల్లుల్లో పిడిఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని అభియోగంపై తనిఖీలు చేపట్టా మన్నారు.ఈ దాడుల్లో సుమారు 800 కిలోల బియ్యంపట్టుబడిందని వీటిని పంచనామా నిమిత్తం సిఎస్ డీటి ఫైరోజ్ ఖాన్‌కు అప్పగిస్తు న్నామ న్నారు.రేషన్ బియ్యం ప్రభుత్వం పేదలకు ఉచి తంగా పంపిణీ చేస్తుంటే,కొందరు అక్రమా ర్కులు వాటిని సొమ్ము చేసుకుంటున్నారని,వీరిపై కొరడా ఝులిపిస్తామన్నారు.ప్రస్తుతం రేషన్ బియ్యాన్ని మిల్లుకు విక్రయించడానికి వచ్చిన వ్యక్తిపైన,ఈ రైస్ కొనుగోలు చేసిన రెండు రైస్ మిల్లులపైన కేసులు నమోదు చేస్తున్నామన్నారు.ఈ దాడులు మరింతగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ దాడుల్లో సీఐ శ్రీనివాసులు,డిసిటిఓ బాబు మోజస్, సిఎస్ డిటి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐ,ఎం.ఎల్,డేటా సైన్స్ రంగాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి

– మిట్స్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్ ప్రోగ్రాం

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్‌సైన్స్) మిట్స్ డీమ్డ్‌టు బియూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం వారు ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ వారి సహకారంతో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ ఫర్ లెర్నింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెంగళూరుకు చెందిన టెక్సాస్ ఇన్స్టుమెంట్స్ కంపెనీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ సి.పి రవికుమార్,మలేషియా దేశానికి చెందిన యూనివర్సిటీ అఫ్ మలయా,కంప్యూటర్ సిస్టం అండ్ టెక్నాలజీ విభాగం నందు పనిచేస్తున్న డాక్టర్ రాష రజేబ్ అతల్లాహ్,జపాన్ దేశంలోని ది యూని వర్సిటీ అఫ్ ఐజు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాగే ఉదయ్ కిరణ్,పోలాండ్ దేశానికి చెందిన యూ.బి.ఎస్ బిజినెస్ సొల్యూషన్స్ సంస్థ ప్రోడక్ట్ మేనేజర్ ఈ.ఆర్ రాంకుమార్ సెల్వరాజ్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.పి రవికుమార్ మాట్లాడుతూ మెషిన్ లెర్నింగ్ మరియు డేటా సైన్స్‌లో పనిచేస్తున్న అకాడెమియా మరియు పరి శ్రమలకుచెందినపరిశోధకులు,ఇంజనీర్లు మరియు శాస్త్రవేత్తలను వారి అప్లికేషన్‌లను ఒకచోట చేర్చడానికి ఒక ప్రధాన అంతర్జాతీయ సమావేశా నికి నాందిగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు.నేటి కంప్యూటింగ్ వ్యవస్థలు వేగంగా మరియు సమర్థవంతంగా పనిచేయడానికి ఆప్టిమైజేషన్ పద్ధతులు ఎంతో అవసరమని తెలిపారు.సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధిలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ప్రాసెసింగ్ వేగాన్ని పెంచడం,వ్యవస్థ పనితీరును మెరుగుపర చడం వంటి అంశాల్లో ఆప్టిమైజేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అనంతరం డాక్టర్ రాగే ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఉండే అనేక మంది పరిశోధకులు ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు చేస్తున్నారని,మెషిన్ లెర్నింగ్‌తో మొదలుకొని,డేటా సైన్స్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాలలో దిన దినాభివృద్ధి జరుగు



తున్నాయని,టెక్నాలజీ పరంగా ఎంతో ముందుకు వెళుతున్నాయని ఆయన అన్నారు.పరిశోధన పత్రాలు ప్రఖ్యాతి పొందిన ఐఈఈఈలో ప్రచురణ చేయడం వారి కెరీర్ కు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు.ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న ఎంతోమంది పరిశోధకులు వారి పరిశోధన పత్రాలు ఇక్కడ ప్రదర్శించడం,వారి ఆలోచనలను అందరితో పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్ – స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ ఎమ్.శ్రీదేవి,కన్వీనర్ డాక్టర్ ఆర్.నిత్య,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 9న ఆదాయపు పన్ను చెల్లింపులపై ఔట్రీచ్ ప్రోగ్రాం

మదనపల్లె ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ సూర్య బాబు నాయక్




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ అనగా (సోమవారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తంబళ్లపల్లె నియోజకవర్గం,హరిమందిరం వీధి, చిన్న సత్రం వద్ద ముందస్తు పన్ను చెల్లింపుల ప్రాముఖ్యత,ఎఐఎస్ పోర్టల్ ద్వారా స్వచ్ఛంద సమ్మతి,ఐటిఆర్ దాఖలు చేయకపోవడం వల్ల కలిగే పరిణామాలు చట్టబద్ధమైన నోటీసులను పాటించకపోవడం వల్ల కలిగే పరిణామాల గురించి పన్ను చెల్లింపుదారులలో అవగాహన కల్పించడానికి ఒక ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదనపల్లె ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ సూర్యబాబునాయక్‌తెలిపారు.ఈసందర్భంగాశుక్రవారంఆయన మాట్లాడుతూ ఆదాయపన్నుచెల్లింపులు,ఇతరసందేహాలను నివృత్తిచేయడానికిఈ కార్యక్ర మంఎంతదోహదపడుతుందన్నారు.ఈఅవకాశాన్ని మండలంలోని ఆదాయపు పన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# నిద్ర మత్తులో విజిలెన్స్ అధికారులు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్‌లో జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పటాన్ ఖాదర్బాషా ,ముస్లిం మైనారిటీ నాయకులు అమానుల్లా వారి కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిలెన్స్ అధికారులు రేషన్ షాపుల పైన తనిఖీలు చేయాలని పేదలకు కందిపప్పు బియ్యం అందలేకపోతున్న ఇ సక్రమంగా రేషన్ షాపులు తెరవకుండా అక్కడ వచ్చే కార్డుదారుడికి బియ్యం బదులు డబ్బులు చేస్తున్నారని వారు తెలిపినారు 25వ తేదీ నుంచి వికలాంగులకు, వృద్ధుల కు మంచానపడ్డ వారికి ఇంటికాడే సరుకులు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి కానీ అవి కూడా వారు పాటించడం లేదు . ఒకరికి ఇద్దరు ఇచ్చేసి చేతులు దులుపుకుంటున్నారు.రేషన్ షాపుల్లో చాలా అవినీతి జరుగుతుందని కార్డుదారుడు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చినారు ఇప్పుడైనా విజిలెన్స్ అధికారులు రేషన్ షాపులను తనిఖీ చేసి ఎవరైతేఅవినీతి అక్రమాలు చేస్తున్నారు వారి పైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారుకార్యక్రమంలో కరీముల్లా,నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఓబిలి పంచాయితీలో స్వచ్ఛ రథం



**పెనగలూరు మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండల పరిధిలోని ఓబిలి పంచాయతీ నందు శుక్రవారం స్వచ్ఛ రథం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి యూస్ ప్లాస్టిక్ ని సేకరించి వాటికి బదులుగా నిత్యవసర వస్తువులు అందజేశారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి మండలంలోని ఈ రథాన్ని ఏర్పాటు చేశారు కావున పెనగలూరు మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వారు కోరారు

# వేసవి వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి.ప్రయాణంచేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటంమర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలుడ

వడదెబ్బ (సన్‌స్ట్రోక్): ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి,స్పృహకోల్పోవటంవంటివివడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్యరాకుండాఉండాలంటేతీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్): ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్: ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.



చర్మ సమస్యలు: సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివికూడాఉపయోగించొచ్చు.వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార: ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్: చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమేమేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు: మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభలక్షణాలుదగ్గు, అధికజ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడట, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలుఏర్పడతాయి.మీజిల్స్‌దద్దుర్లు శరీరం అంతటాకనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది. ప్రధానంగా కలుషితమైన ఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి కాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్: జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలి లేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు: వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి: అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతిస్పందించటం వల్ల కూడా వస్తుంది. పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.ఈ చిట్కాలు పాటించండి తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతో పాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి క్రమంతప్పకుండావ్యాయామంచేయాలి సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి. కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి

లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దుప్యాకింగ్‌చేసినపండ్లు,కూరగాయలు తీసుకోవద్దుపండ్లు,కూరగాయల వినియోగాన్ని పెంచండి. ఆల్కాహాల్,కెఫైన్‌తీసుకోవద్దుకూల్‌డ్రింక్స్ తాగొద్దు.

# ఆదిత్యలో ప్రారంభమైన ఫ్యూజన్ - 2026 టెక్నో కల్చరల్ ఫెస్ట్

**హాజరైన కేపీఎంజీ డెలివరీ నెట్‌వర్క్ డైరెక్టర్ మంజునాథ్ బాపూజీ**




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ అయిన ఫ్యూజన్ 2026 మార్చి 6న అనగా శుక్రవారం జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారం భించారు.అనంతరం కార్యదర్శి మరియు కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి ఈ ఫెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన మంజునాథ్ బాపూజీ డైరెక్టర్ కేపీఎంజీ డెలివరీ నెట్‌వర్క్ ఇండియా,బెంగళూరు,ప్రస్తుత యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత,పని భవిష్యత్తులో మార్పు,ఉద్భవిస్తున్న ఉద్యోగ అవకాశాలు మరియు నేటి ప్రపంచంపై చాట్ జీపీటీ మరియు జెమిని వంటి ఏఐ అప్లికేషన్ల ప్రభావంపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి,విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి ఒక వేదికనుఅందించడానికి జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియంలను నిర్వహించడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పారు.ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాయుడు విద్యా సంవత్సరంలో నిర్వహించిన వి విధ విద్యా మరియు సహ పాఠ్య కార్యక్రమాలను మరియు విద్యార్థులపై వాటి సానుకూల ప్రభా వాన్ని హైలైట్ చేశారు.కన్వీనర్ డాక్టర్ ఎస్.మునిరత్నం,సాంకేతిక సమ్మేళనాలతో వినూత్న పరిష్కా రాలకు దారితీస్తుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రం లోపల,వెలుపల నుండి దాదాపు 1500 మంది ఈ ఫెస్ట్‌లోపాల్గొన్నారని తెలిపారు.మొదటి రోజు,పేపర్ ఫ్యూజన్,కోడ్ ఫ్యూజన్ హ్యాక్‌స్ప్రింట్ వంటి సాంకేతిక కార్యక్రమాలు,గ్లామ్ వాక్ డ్యాన్స్ ఫీవర్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు విజ యవ ంతంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమ సాంకేతికసాంస్కృతికప్రతిభను ప్రదర్శించడానికి ఈ ఫెస్ట్ ఒక శక్తివంతమైన వేదికగా మారింది.

# జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలలో చిట్వేలి విద్యార్థుల విజయ దుందుభి

**ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**



**చిట్వేలి, మేజర్ న్యూస్;** జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంగా జరిగిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలి విద్యార్థులు మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత స్థాయి మరియు ప్రాథమిక స్థాయి పాఠశాలల విద్యార్థులలో సైన్స్ అవగాహన మరియు ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఈ పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానికనుగుణంగా నేడు జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాల పోటీలు రాయచోటిలోని డైట్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలు -2026 శాస్త్రీయ స్ఫూర్తిని జరుపుకోవడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి మరియు భారతీయ అంతరిక్ష సాంకేతికత మరియు సైన్స్ అసోసియేషన్‌లో మహిళల సహకారాన్ని చాటి చెప్పడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు.అలాగే జాతీయ సైన్స్ దినోత్సవం- 2026 అధికారిక థీమ్ “సైన్స్‌లో మహిళలు విక్సిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం“. ఈ థీమ్ ఆధారంగా, పాఠశాలలు, మండల మరియు జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించబడటం జరిగిందని అన్నారు.పోస్టర్ ప్రజెంటేషన్ నందు వివి నిఖిలేశ్వర్ 7వ.తరగతి విద్యార్థి మొదటి స్థానం,క్విజ్ పోటీలో కె.సాయి సుజిత్ కుమార్ రెడ్డి 8వ.తరగతి విద్యార్థి మొదటి స్థానం, సీనియర్ సెమినార్ విభాగంలో బేబీ హబ్సా జాన్ ఆరవ తరగతి విద్యార్థిని ద్వితీయ స్థానం మరియు ఫ్యాన్సీ డ్రెస్ షో విభాగంలో చెంజీ అక్షయ ఎనిమిదో తరగతి విద్యార్థిని ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగింది.అలాగే టీచర్ సెమినార్ విభాగంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏ.శివన్నారాయణ గౌడ్ ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది.అలాగే చిట్వేలి మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ ఫాన్సీ డ్రెస్ షో విభాగంలో తుమ్మచట్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఆర్ .రిషిత సాయి ప్రథమస్థానంలో నిలువగా,నక్కలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి కె.తేజేశ్వర్ రెడ్డి జూనియర్ సెమినార్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు.అలాగే జిల్లాస్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో భాగంగా జరిగిన పోటీలలో దేవమాచుపల్లి ప్రాథమిక పాఠశాల 5వ.తరగతి విద్యార్థిని జే.చిన్మాత ఆంగ్ల భాష లాంగ్వేజ్ ఫెస్టివల్ నందు ప్రథమ స్థానం లో గెలుపొందడం జరిగింది.గెలుపొందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటో ప్రశంసా పత్రం అందజేసి



అభినందించడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలి జీవశాస్త్ర ఉపాధ్యాయులైన శివన్నారాయణ గౌడ్ టి. సుహాసినిలకు చిరు సన్మానం చేయడం జరిగింది.విజేతలను,వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మండలవిద్యాశాఖఅధికారులుకాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య,చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.దుర్గరాజు ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించడం జరిగింది.చిట్వేల్ మండలం తరపున ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విద్యార్థులతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుపసుపుల రాజశేఖర్,టి.సుహాసిని, నారాయణరెడ్డి, శివనారాయణగౌడ్, మొదలగు వారు ఉన్నారు.



## రేషన్ సరఫరాలో జాప్యం వద్దు

**– రేషన్ షాప్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ డి. అమరేశ్వరి**

పెనగలూరు, మేజర్ న్యూస్; రేషన్ సరఫరా ల ఎటువంటి జాప్యం చేయరాదని, తప్పు జరిగితే ఉపేక్షించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పెనగలూరు తాహసిల్దార్ అమరేశ్వరి సూచించారు. శుక్రవారం ఆమె ఈటమార్పురం, కొండూరు పంచాయతీ లో ఉన్న రేషన్ షాప్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డుల పరిశీలనతో పాటు, ప్రజలకు రేషన్ అందుతున్న తీరు మరియు నిల్వలను తనిఖీ చేశారు.గ్రామ ప్రజలు రేషన్ బియ్యం మరియు అదనపు సరుకులుని అందరు తీసుకోని వెళు తున్నారా లేదా కొంతమంది మాత్రమే తీసుకోని వెళ్తున్నారా అని ప్రజలను విచారించిన అనంతరం రేషన్ షాప్ రిజిస్టర్ లను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అమరేశ్వరి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో నిర్లక్ష్యం వహిస్తే రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తప్పవని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యం మరియు ఇతర సరుకులు ప్రజలకు తప్పనిసరిగా ఇవ్వాలని, రేషన్ బియ్యం తూకంలో గాని, పంపిణీలో కానీ తప్పు జరిగితే క్షమించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

## యురేనియం బాధితుల పట్ల రాజకీయ నాయకులకు చిత్తశుద్ధి ఎక్కడ?

**– యురేనియం శుద్ధి వ్యర్థాల నిర్వహణలో లోపాలు పట్టించుకోని అధికారులు నాయకులు**

**– ప్రజల ప్రాణాలు గాలికి వదిలేసిన అధికారులు తీరు మారకపోతే పోరాటం తప్పదు**

**– సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు**

పులివెందుల మేజర్ న్యూస్: స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో వేముల మండలంలో తుమ్మలపల్లి వద్ద నిర్మించిన యురేనియం ఫ్యాక్టరీ నుంచి యురేనియం శుద్ధి చేసిన తర్వాత విడుదలయ్యే వ్యర్ధాలను భూమిలో కలవకుండా చూడాల్సిన బాధ్యత సంస్థ అధికారులు స్థానిక రాజకీయ నాయకుల అండతో ఏమాత్రం భద్రత లేని టైలింగ్ పొండును నిర్మించారు టైలింగ్ పౌండ్ నిర్వాహనను సక్రమంగా నిర్వహించకపోవడం ద్వారా యురేనియం వ్యర్ధాలు భూమిలో ఇంకి ఆ ప్రాంతంలోని నీటిలో కలవడం ద్వారా మబ్బు చింతల పల్లె, తుమ్మల పల్లె, కేకే కొట్టాల, భూమయ్య గారి పల్లె, రాచకుంటపల్లే, తదితర గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితమై త్రాగు, సాగునీటిలో యురేనియం అవశేషాలు కలిసి ప్రజలను పశువులను అంతు చిక్కని రోగాల బారిన పడేస్తున్నాయి మహిళలలో గర్భసమస్యలు మగవారిలో నపుంసకత్వం పశు వులకు కురుపులు వస్తున్నాయి గతంలో కొన్ని ప్రజా సంఘాలు పార్టీలు హెచ్చరించిన నామమాత్రపు కమిటీలతో అధికారులు రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యానికి గురి చేస్తూనే ఉన్నారు ఈ మధ్యకాలంలో యురేనియం శుద్ధి వ్యర్థాలు టైలింగ్ పాండు కు తీసుకువెళ్లే పైపులైను లీకై ప్రజలు ధర్నా చేస్తే పోలీసుల బలంతో ప్రజల గొంతు నొక్కారు ఇదే విధంగా కొనసాగితే అధికారులు ప్రజా పరిధిలో కళ్ళు తెరిచి ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కర్మాగారం మూసే వరకు అవిశ్రాంత పోరాటానికి పిలుపునిస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఐ వేముల మండల కార్యదర్శి షేక్ చాంద్ బాషా, రైతు సంఘం నాయకులు సిద్దయ్య, కృష్ణ, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.




# పేద ప్రజలకున్న నివాస గృహాల హామీ మరిచిన కూటమి ప్రభుత్వం..

**– పట్టణ కేంద్రాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇచ్చిన హామీ ఎక్కడ ..**

**– సిపిఐ యమ్ యల్ లి బరేషన్ జిల్లా మెంబర్ చంద్రశేఖర్..**

**బద్వేల్ మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్క హౌసింగ్ బిల్డింగ్ కు లక్ష 80వేల రూపాయలు ఎప్పుడు చెల్లిస్తారు బద్వేల్ పట్టణంలో 35 వార్డ్ లల్లో 20 వేలకు పైబడి బాడుగ ఇళ్లల్లో వున్నారని వారందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేయాలి కూటమి ప్రభుత్వం అర్బటపు ప్రకటనలు మాని ధరకాస్తూ చేసుకున్న వారందరికీ ఈ నెలలు 25 వ తేదీ లోపు పట్టణ కేంద్రాల్లో 2 సెంట్లు గ్రామీణ కేద్రంలో 3 సెంట్లు ఇవ్వక పోతే ఆహ్ 20 వేల మందితో మరో భూపోరాటం తప్పదు అని సిపిఐ యమ్ యల్ లి బరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ హెచ్చరించారు. రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు గారి కూటమి ప్రభుత్వం అర్బటపు ప్రకటనలు మాని మొదటి క్యాబినేట్ సమావేశంలో మీరు చెప్పిన విదంగా పట్టణ కేంద్రాలల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఏ ఒక్కరికి అయినా ఇచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో గృహ నిర్మాణానికి నాలుగు లక్షల 80 వేళల్లో ఒక్కరూపాయి అయినా ఇచ్చారని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటి మెంబర్ ఎస్, చంద్రశేఖర్ ప్రశ్నించారు శుక్ర వారంస్థానిక భగత్ సింగ్ నగర్ లోని ఆహ్ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు బి అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ బద్వేలు పట్టణం లోని 35 వార్డ్ లల్లో సుమారు 20 వేల మంది బాడుగ కు వున్నారని వీరందరికి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేసి ఒక్కొక్క గృహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీరు చెప్పినట్టు 4 లక్షల 80 వేలు ఇవ్వాలని ఇప్పటికే గత ప్రభుత్వం లో జగనన్న కాలనీల పేరుతో నిర్మాణంలో వున్న సిద్దమ్మ గుడి దగ్గర వార్లోపల్లి తిప్ప దగ్గర గుంత పల్లి తిప్ప దగ్గర బాకారపేట దగ్గర కాలనీలకు వివక్ష లేకుండా పూర్తి స్థాయిలో బిల్లులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశం చెయ్యడం వల్ల కొంత మే రుకు అయినా కూటమి పై ప్రెజర్ తగ్గుతుందని వారుఅన్నారు అదేవిదంగా గోపవరం మండలం సెంచురి ప్లే ఉడ్ పక్కన పెట్రోల్ బంక్ దగ్గర 15 ఎకరాలు ఉందని ఆహ్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ఇందులో ప్రభుత్వ బోర్డు ఏర్పాటు చెయ్యాలని




మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు తో పాటు పార్టీ శ్రేణులతో ఆహో సభ్యులు స్థలాన్ని పరిశీలిస్తే అప్పటితహసీల్దార్ త్రీభువన్ రెడ్డి కేసులు పెట్టడమే కాకుండా మండలంలో ఆక్రమిత భూముల లిస్ట్ జిల్లా కలెక్టర్ గారు అడిగితే , సెంచురీ దగ్గర వున్నా 1557 తన చంద్రశేఖర్ అధీనంలో ఉందని చూపించడం తమ తెలివిఏమాత్రం ఉందో అర్థమవుద్ది అన్నారు అదే స్థలాన్ని 1బి అడంగల్ లో మాపేరు ఎక్కించి మాకు ఇస్తే మేము ఎన్టీఆ ర్ గృహా లకు దానా దత్తమ్ చేస్తా మనిఅనిఆయనతెలిపారు.అదేవిదంగాశివాలయం దగ్గర డంపింగ్ యార్డ్ పక్కన 1112 సర్వే నెంబర్ 100 లాది ఎకరాలు భూమిఉందని ఆహ్ భూములలోబద్వేలుపట్ట ణంలో వున్న ా లకు మనిషికి 5 సెంట్ల చొప్పున ఇవ్వడం వల్ల షెడ్లు వేసుకుని పందులను అక్కడే పెట్టుకుంటారు అని పందులు పట్టణంలో రోడ్ల అంబడి తిరగడం వలన 2 విలర్ లు సైకల్ పై వెళ్లే వాళ్లకు అడ్డం దూరి కాళ్ళు చేతులు విరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వరన్నారు తక్షణమే =ణూ గారు గోపవరం బద్వేల్ తహసీల్దార్ గారు కలుగ జేసుకుని 25 వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించక పోతే ఆహ్ 2 సర్వే నెంబర్ లలో 20 వేల మందితో భూపోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరిక చేసారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, ఏరియా నాయకులు కె బాబు, రామరాజు, జయరామరాజు, విజయరావు, చంద్రపాల్, నారాయణ, బాషా, దైవదానం, దండు, శ్రీను, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో యువ పార్లమెంటుపై పోటీ కార్యక్రమం

**– ఉత్సాహంగా పాల్గొన్న మిట్స్,జిల్లాలోని విద్యార్థులు**

**– హాజరైన ఎంపిడిఓ గంగయ్య,ఎన్.వై.కె కో – ఆర్డినేటర్ ప్రదీప్**

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం మరియు మిట్స్ ఎన్.ఎస్.ఎస్ వారి ఆధ్వర్యంలో "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ : లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ" అనే అంశంపై యువ పార్లమెంట్ పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.దేశంలో 50 సంవత్సరాల క్రితం విధించిన అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు మరియు భవిష్యత్ రాజకీయాలలో యువత పాత్రపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ పోటీ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురబలకోట ఎం.పి.డి.ఓ గంగయ్య మరియు నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ప్రదీప్ హాజరయ్యారు.జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు,మిట్స్ యూనివర్సిటీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ : లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ" అంశంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం కో – ఆర్డినేటర్ ప్రదీప్ మాట్లాడుతూ 1975 జూన్ 25న భారతదేశంలో ఎమర్జెన్సీ ప్రకటించబడిందని,ఆ సమయంలో పౌర హక్కులు నిలిపి వేయబడ్డాయని, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించబడ్డాయని,ప్రతిపక్ష నాయకులు అరెస్టు చేయబడ్డారని తెలిపారు.అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయం భారత ప్రజాస్వామ్యానికి ఒక పెద్ద పరీక్షగా మారిందని చెప్పారు.అనంతరం ఎం.పి.డి.ఓ గంగయ్య మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో తీసుకున్న నిర్ణయం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మాయని మచ్చగా నిలిచిపోయిందని, 1977లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య శక్తిని చూపిందని తెలిపారు.ఈ సందర్భంగా రాజ్యాంగం సర్వోన్నతమని,అధికారంలో ఎవరు ఉన్నా రాజ్యాంగాన్ని గౌరవించాలని పేర్కొన్నారు.అదేవిధంగా ఎన్.ఎస్.ఎస్ కో – ఆర్డినేటర్ పి.రాజేష్ మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ,స్వతంత్ర న్యాయవ్యవస్థ, బలమైన ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి చాలా అవసరమని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని,ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు.పోటీలలో గెలుపొందిన 10 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనే అవకాశం పొందారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు నెహ్రూ యువ కేంద్రం కో – ఆర్డినేటర్ ప్రదీప్,గ్రామజ్యోతి సొసైటీ అధ్యక్షురాలు సుభద్ర,అసిస్టెంట్ డీన్ ఏ.వి పవన్ కుమార్,డాక్టర్ పి.రమేష్ రెడ్డి,ఎన్.ఎస్.ఎస్ కో– ఆర్డినేటర్ పి.రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు పట్టించుకునే నాథుడు లేడా...

రాజంపేట, మేజర్ న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రెండు రోజులు రిలే దీక్ష లో భాగంగా శుక్రవారం రాజంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు మొదటి రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రవికుమార్ మాట్లాడుతూ.. కనీస వేతనం 26,000 వేల రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన కార్మికుల వారి కుటుంబాల్లో ఉద్యోగాలు కల్పించాలని అలాగే చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రస్తుతం పని చేసినటువంటి కోవిడ్ కార్మికులను ఆప్కాసులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మా కష్టానికి ఫలితాలు ఇవ్వడంలో ప్రభుత్వం మా పైన జాలి లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మాకు జీతాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి కే ప్రసాదు, ఎన్వి రమణ, బాలాజీ, రవి శంకర్, సాలమ్మ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు రహిత జిల్లాగా అన్నమయ్యను తీర్చిదిద్దుదాం

**- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పిలుపు**

**- మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచనలు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** డ్రగ్స్ వద్దు డ్రీమ్స్ ముద్దు అని యువత ముందుకు సాగాలని, దేశానికి వెన్నెముక అయిన యువశక్తి మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పిలుపునిచ్చారు.శుక్రవారం బిడిఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈగిల్ క్లబ్' అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలు కుటుంబాన్ని,సమాజాన్ని నిర్వీర్యం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో ఉంటూ,ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన యమధర్మరాజు - చిత్రగుప్తుడు నాటకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.మత్తు పదార్థాలకు బానిసలై ప్రాణాలు కోల్పోతే యమలోకంలో ఎలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో హాస్యంతో కూడిన గంభీరమైన సందేశాన్ని ఇచ్చి అందరినీ ఆలోచింపజేశారు.కూల్ లిప్స్,పొగాకు ఉత్పత్తులు,గంజాయి వల్ల కలిగే అనారోగ్య సమస్యల గురించి వివరించారు.మత్తుకు బానిసలైనవారు పోలీసులను ఆశ్రయిస్తే,డీ-అడిక్షన్ కేంద్రాలకు పంపి సాధారణ జీవితం గడిపేలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.గంజాయి,డ్రగ్స్ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే 1972 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికా సుబ్రమణ్యం,డివైఈఓ వై.లోకేశ్వర్ రెడ్డి,ఈగిల్ సీఐ జి. ప్రసాద్,సీఐలు కళా వెంకటరమణ,రాజారెడ్డి,మహమ్మద్ రఫీ,రవి నాయక్,ఎంఈఓలు, అప్పుస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,ప్రేమ్స అధ్యక్షులు లక్ష్మీనారాయణ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పోలీసు,ఈగల్ టీమ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి..

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెనక భాగాన విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందినట్లు తెలిపారు. రంగసముద్రం పంచాయతీ పరిధి కమ్మవారిపల్లె కు చెందిన కల్వకూరి విజయకు సంబంధించిన గేదె దాదాపు 70 వేల రూపాయలు విలువ చేస్తుందని ఆమె తెలిపింది. విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందడంతో ఆమె బోరున విలపించింది.



# పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం విజయవంతం చేయాలి..

**- రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్**

**- బ్రహ్మంగారి మఠంలో అత్యంత అద్భుతంగా పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం**

**- పట్రా కులస్థుల సహాయ సహకారంతో కళ్యాణ మండపం అన్నదాన సదనం**

పులివెందుల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ పట్రా ప్రగతి భవనం మరియు పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం అన్నదాన సదనం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ లో ఉండే పట్రా కులస్తులు ఏ కాకుండా దేశం లోని వివిధ ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ను విజయవంతం చేయాలి అని ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి , సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,వేముల ఎంపీపీ కుమారుడు చల్లా సునీల్ కుమార్ కోరారు.శుక్రవారం ఉదయం పులివెందుల లో ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,వేముల ఎంపీపీ కుమారుడు చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్రా కులస్తులు చేయి చేయి కలిసి ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయం తో దాదాపు 4 కోట్ల రూపాయలు వెచ్చించి వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం లో పట్రా కులస్తులు ఆద్వర్యం లో నిర్మించి ఈ నెల 8 వ తేదీ అనగా (రేపు..ఆదివారం) అశేష పట్రా కులస్థుల ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ప్రారంభిస్తున్న పట్రా నాయుళ్ళ కళ్యాణ మండపం మరియు పట్రా ప్రగతి భవనం అన్నదాన సదనం ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్క కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలి అని తెలిపారు. బ్రహ్మం గారి మఠం లోనే కనివిని ఎరుగని స్థాయిలో కళ్యాణ మండపం ను అత్యంత అద్భుతంగా సుందరంగా నిర్మాణం చేపట్టడం జరిగింది అని,కాలానుగుణంగా ప్రజల అవసరాలు అభీష్టం మేరకు పట్రా ప్రగతి భవనం మరియు కళ్యాణ మండపం చేపట్టడం జరిగింది అని ఈ కళ్యాణ మండపం ను వివాహ శుభకార్యాలకు,వివిధ శుభకార్యాలకు,డిన్నర్లకు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు అనువుగా నిర్మాణం చేపట్టడం జరిగింది అని అన్నారు.అంతే కాకుండా బ్రహ్మం



గారి మఠం లో అత్యంత విశాలవంతమైన ప్రదేశం లో విశాలమైన గదులతో,ప్రత్యేకమైన వంట గదులు,విశాలవంతమైన రూమ్స్, అద్భుతమైన కళ్యాణ మండపం,సౌకర్యవంతమైన త్రాగునీటి సదుపాయం ఈ కళ్యాణ మండపం ప్రత్యేకం అని అన్నారు.ఈ కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి 1 రూపాయి నుంచి 5 లక్షల నుంచి ఇంకా ఎక్కువ సహాయ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ఆహ్వానం పలుకుతున్నాం అని ఎందుకంటే వారి సహాయ సహకారంతో నే ఇంతటి మహోన్నత కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది అని అన్నారు.ఇంతటి మహోన్నత కార్యక్రమం ను విజయ వంతం చేసిన పెద్దలకు పట్రా కులస్తులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ప్రారంభోత్సవం రోజు అశేష పట్రా కులస్థుల కు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంను గడ్డం గంగినాయుడు మరియు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు అని కావున దేశం లో ఉన్నటువంటి ప్రతి ఒక్క పట్రా కులస్తులు పాల్గొని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ను విజయ వంతం చేయాలి అని,అలాగే బ్రహ్మం గారి మఠం ప్రాంగణం నుంచి చేపట్టే బారి ర్యాలీ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి అని ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి మరియు సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల ఎంపీపీ కుమారుడు చల్లా సునీల్ కుమార్ కోరారు.

## రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా విచారణ జరపాలి

**- బాధిత కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేయాలి**



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : కడప జిల్లా కాశినాయన మండలం గంగన్నపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు కందుల దిలీప్ మృతి ఘటనపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నాయకులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల చీఫ్ గంగన్న, సెక్రటరీ ఫణిరావు, జాయింట్ సెక్రటరీ సాగర్, ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్ శుక్రవారం గంగన్నపల్లి గ్రామానికి వెళ్లి దిలీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు దిలీప్ తల్లి, అన్న మరియు బంధువులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం ఇది ఆత్మహత్య కాదని, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దిలీప్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారని అనుమానం వ్యక్తం చేశారు.నేర స్థలాన్ని కూడా పరిశీలించిన హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు అక్కడ పరిస్థితులు చూస్తే దిలీప్ తనంతట తానే పెట్రోల్ పోసుకున్నట్లు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఎవరో పెట్రోల్ చల్లి అగ్గి ముట్టించిన ట్లు అనిపిస్తోందని తెలిపారు. అగ్గిపెట్టిన తర్వాత తీవ్ర గాయాలతో దిలీప్ సమీపంలో ఉన్న కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్లినట్లు సమాచారం అని అన్నారు.అక్కడ ఉన్న స్వామికి "నాయనపల్లికి చెందిన వారు పెట్రోల్ పోసి నిప్పంటించారు" అని చెప్పినట్లు తెలుస్తోంది. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో దిలీప్‌ను అంబులెన్స్‌లో పోరుమామిళ్ల ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి అనంతరం కడప కు, అనంతరం అక్కడి నుంచి తిరుపతికి తరలిస్తుండగా దిలీప్ మృతి చెందినట్లు తెలిపారు.ఈ ఘటనపై స్పందించిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నాయకులు, ఇది సాధారణ ఘటన కాదని, పెట్రోల్ పోసి హత్య చేసిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి నిజాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.దిలీప్ కుటుంబం అత్యంత పేద కుటుంబం అని, తండ్రి లేకపోవడం, తల్లికి పక్షవాతం వల్ల మాట్లాడలేని పరిస్థితిలో ఉండడం వల్ల కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కూడా వారు కోరారు.

## భక్తి శ్రద్ధలతో సంకట హర చతుర్థి పూజలు...

**- తోటంశెట్టి చంద్రశేఖర్**

వేంపల్లె మేజర్ న్యూస్ : భక్తీ శ్రద్ధలతో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం సంకట హర చతుర్థి పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో విఘ్నేశ్వరుడికి సంకట హర చతుర్థి పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్,మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఉదయం వాసవి మాతకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి ఆలయంలో వాసవిమాతను పీఠంపై కొలువుతీర్చి గర్భగుడి చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన మదనపల్లె వైసీపీ నాయకులు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి విఎస్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు మయూరి రఘునాథరెడ్డి,వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం తిరుపతిలో ఈ ముగ్గురు నాయకులు పెద్దిరెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువలతో సన్మానించారు.ఈ సందర్భంగా మదనపల్లి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి బలోపేతంపైన చర్చించారు.మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహ్మదుతో కలిసి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. రచ్చబండ,కోటి సంతకాల సేకరణ,మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపైన చేసిన నిరసన కార్యక్రమాలు గురించి పెద్దిరెడ్డికి తెలియజేశారు.త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వి.ఎస్.రెడ్డి,మయూరి రఘునాథరెడ్డి, ఆవుల మల్లికార్జునలకు పెద్దిరెడ్డి సూచించారు.నాయకులు,కార్యకర్తలకు పెద్దిరెడ్డి కుటుంబం అన్నివేళలా అండగా ఉంటుందన్నారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి సూచనలు,సలహాలు మాకు రాజకీయంగా ఎంతో దోహదపడతాయన్నారు.

## "మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ నాగ దస్తగిరికి ఘన సన్మానం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్; పట్టణంలో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన సందర్భంగా శుక్రవారం మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మందులు ఇవ్వడం ప్రతి వైద్యుడి పని, కానీ ఆశను ఇవ్వడం గొప్ప వైద్యుడి లక్షణం అన్నారు. డాక్టర్ నాగ దస్తగిరిరెడ్డి చేతిలో స్టెతస్కోప్ ఉన్నా, హృదయంలో మాత్రం సేవ అనే ఔషధం ఉందని తెలిపారు. మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలకు ఆయన ఎప్పుడూ అండగా నిలిచారని ప్రశంసించారు. ఫౌండేషన్ సభ్యులు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా ఆయన నాయకత్వంలో సమాజానికి మరింత సేవ అందుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సుభాన్, అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా, రాజశేఖర్, పురుషోత్తం, ఆది నారాయణ, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, మధన్ రాజ్ పాల్గొన్నారు.

## మండలి ఛైర్మన్ పై అచ్చెన్నాయుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి..

### – వైకాపా నేత లోగిడి జయన్న రజక డిమాండ్



కడప టౌన్, మేజర్ న్యూస్ : కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా మంత్రి అచ్చెన్నాయుడు పవిత్రమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం పైన రాజకీయం చేస్తూ శాసనమండలిలో అవమానకరమైన రీతిలో మాట్లాడుతూ ఐదారు సార్లు ఎమ్మెల్యేగా రెండు మూడు సార్లు మంత్రి పదవులను చేపట్టి ప్రస్తుతం రాజ్యాంగ బద్ధమైన సంస్థలో ఉన్నత స్థాయిలో ఎన్నుకోబడిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ని అవమానకరమైన రీతిలో కులం మతం పేరుతో అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని వెకాపా నాయకులు లోగిడి జయన్న పేర్కొన్నారు.కడప లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.మంత్రి హోదాలో ఉండి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని తక్షణమే ఈ వాఖ్యలు వెనుక్కు తీసుకుని మంత్రి అచ్చెన్నాయుడు ను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గారిని వైఎస్సార్ సిపి నాయకులు,రజక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న రజక డిమాండ్ చేశారు.

## జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలలో

# చిట్వేలి విద్యార్థుల విజయ దుందుభి..

### – ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



చిట్వేలి, మేజర్ న్యూస్ : జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాలలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంగా జరిగిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలి విద్యార్థులు మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉన్నత స్థాయి మరియు ప్రాథమిక స్థాయి పాఠశాలల విద్యార్థులలో సైన్స్ అవగాహన మరియు ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఈ పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానికనుగుణంగా నేడు జిల్లాస్థాయి విజ్ఞాన శాస్త్ర వారోత్సవాల పోటీలు రాయచోటిలోని డైట్ కళాశాల నందు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ, జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలు –2026 శాస్త్రీయ స్ఫూర్తిని జరుపుకోవడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి , భారతీయ అంతరిక్ష సాంకేతికత, సైన్స్ అసోసియేషన్‌లో మహిళల సహకారాన్ని చాటి చెప్పడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే జాతీయ సైన్స్ దినోత్సవం– 2026 అధికారిక థీమ్ "సైన్స్‌లో మహిళలు విక్సిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం". ఈ థీమ్ ఆధారంగా, పాఠశాలలు, మండల మరియు జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించబడటం జరిగిందని అన్నారు. పోస్టర్ ప్రజెంటేషన్ నందు వివి నిఖిలేశ్వర్ 7వ.తరగతి విద్యార్థి మొదటి స్థానం,క్విజ్ పోటీలో కె.సాయి సుజిత్ కుమార్ రెడ్డి 8వ.తరగతి విద్యార్థి మొదటి స్థానం, సీనియర్ సెమినార్ విభాగంలో బేబీ హబ్సా జాన్ ఆరవ తరగతి విద్యార్థిని ద్వితీయ స్థానం మరియు ఫ్యాన్సీ డ్రెస్ షో విభాగంలో చెంజీ అక్షయ ఎనిమిదో తరగతి విద్యార్థిని ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగింది.అలాగే టీచర్ సెమినార్ విభాగంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఏ.శివన్నారాయణ గౌడ్ ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది. అలాగే చిట్వేలి మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి జూనియర్ ఫాన్సీ డ్రెస్ షో విభాగంలో తుమ్మచట్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని ఆర్ .రిషిత సాయి ప్రథమ స్థానంలో నిలువగా,నక్కలపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి కె.తేజేశ్వర్ రెడ్డి జూనియర్ సెమినార్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే జిల్లాస్థాయి లాంగ్వేజ్ ఫెస్టివల్‌లో భాగంగా జరిగిన పోటీలలో దేవమాచుపల్లి ప్రాథమిక పాఠశాల 5వ.తరగతి విద్యార్థిని జే.చిహ్నిత ఆంగ్ల భాష లాంగ్వేజ్ ఫెస్టివల్ నందు ప్రథమ స్థానం లో గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటో , ప్రశంసా పత్రం అందజేసి అభినందించడం జరిగింది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేలి జీవశాస్త్ర ఉపాధ్యా యులైన శివన్నారాయణ గౌడ్ , టి. సుహాసినిలకు చిరు సన్మానం చేయడం జరిగింది. విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ అధికారులు కాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య, చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.దుర్గరాజు , ఉపాధ్యాయ బృందం, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించడం జరిగింది.

చిట్వేల్ మండలం తరపున ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విద్యార్థులతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పసుపుల రాజశేఖర్, టి. సుహాసిని, నారాయణరెడ్డి, శివ నారాయణ గౌడ్, మొదలగు వారు ఉన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని

# పరిశీలించిన ఎస్పీ..

### – ప్రారంభానికి చర్యలు : ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

లింగాల మేజర్ న్యూస్: లింగాలలో నిర్మాణంలో ఉన్న నూతన పోలీస్ స్టేషన్ భవన పనులను శుక్రవారం కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద విలేకరులతో మాట్లాడిన ఎస్పీ, లింగాలలో నిర్మిస్తున్న కొత్త పోలీస్ స్టేషన్ భవనాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అందుకే ప్రస్తుతం నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించేందుకు వచ్చామని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోంమంత్రి హాజరవుతారా అనే ప్రశ్నకు స్పందిస్తూ, ఆ విషయం ఇంకా ఖరారు కాలేదని తెలిపారు. అయితే ఇది పోలీస్ శాఖకు సంబంధించిన కార్యక్రమం కావడంతో హోంమంత్రి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పులివెందుల డీఎస్పీ మురళి నాయక్, పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి, ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..



కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 258 కేసులు నమోదుచేసి , రూ. 53,250 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పీ ఒక ప్రకటనలో తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఘనంగా సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కడప రోడ్డులో ఉన్న చందమామ డాబా వద్ద మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి వైస్ చైర్మన్ హాఫీజ్ వైఎస్ఆర్సిపి కార్యకర్త తరుణ్ అలియాస్ చిన్న ఆధ్వర్యంలో సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు అనంతరం తరుణ్ అలియాస్ చిన్న ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని శ్రీనివాసా హాల్ సమీపంలో ఉన్న అందుల ఆశ్రమంలో అందులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వైస్ చైర్మన్ హాఫీజ్ లు మాట్లాడుతూ సతీష్ కుమార్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని ఆ దేవుడిని ప్రార్థించామన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న సతీష్ రెడ్డి మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలో శిఖరాగ్రంలో నాగ దస్తగిరికి గౌరవ ప్రదానం

### - మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఘన సన్మానం




ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ప్రొద్దుటూరులో ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా ఎంపిక అయిన సందర్భంగా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, మందులు ఇవ్వడం ప్రతి వైద్యుడి పని కానీ ఆశను ఇవ్వడం గొప్ప వైద్యుడి లక్షణం. డాక్టర్ నాగ దస్తగిరి చేతిలో స్టెతస్కోప్ ఉన్నా, హృదయంలో మాత్రం సేవ అనే ఔషధం ఉంది. మా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలకు ఆయన ఎప్పుడూ అండగా నిలిచారు, అని ప్రశంసించారు. ఫౌండేషన్ సభ్యులు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడిగా ఆయన నాయకత్వంలో సమాజానికి మరింత సేవ అందుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలిపిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ వాలంటీర్లు --- సుభాన్, అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా, రాజశేఖర్, పురుషోత్తం, ఆది నారాయణ, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, మధన్ రాజ్ - వారి కృషికి ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ మంచూరు

అట్లూరు, మేజర్ న్యూస్: కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి శు క్రవారం అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు చింతకుంట రాజారెడ్డి కుమారుడు మురళి కృష్ణారెడ్డి, జానకి ల వివాహ వేడుక కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, అరవ శ్రీనివాసులరెడ్డి, పాలకొండు రాజ శేఖర్ రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, చిన్నపరెడ్డి,నరసారెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,అయ్యవారయ్య, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కామసముద్రంలో డ్రై డే కార్యక్రమాల పర్యవేక్షణ

### - దోమల నివారణకు యాంటీ లార్వల్ చర్యలు

### - పరిసరాల్లో శుభ్రత పాటించాలని సీహెచ్ఓ రంగనాథ సూచన

లింగాల మేజర్ న్యూస్:- లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కామసముద్రం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమాలను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) రంగనాథ పర్యవేక్షించారు. వెక్టర్ ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను నియంత్రించేందుకు గ్రామంలో యాంటీ లార్వల్ చర్యలను ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లలో, ఇళ్ల పరిసరాల్లో మరియు పెరడు ప్రాంతాల్లో దోమలు పెరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అబేట్ (టెమీఫోస్) మందును వినియోగించి లార్వాలను నాశనం చేసే చర్యలు చేపట్టారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండే గుంతలు, పాత టైర్లు, కుండలు, బిందెలు, డ్రములు, నీటి ట్యాంకులు వంటి ప్రదేశాలను పరిశీలించి దోమల పెంపకాన్ని అరికట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా గ్రామంలోని గృహాల వద్ద నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, వాడని పాత్రలను తలక్రిందులుగా ఉంచాలని ప్రజలకు అవగాహన ఆయన కల్పించారు. దోమలు పెరగకుండా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.



గ్రామ ప్రజలు తమ ఇళ్ల చుట్టూ పరిశుభ్రత పాటించడం, నీరు నిల్వ ఉండనీయకపోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని సీహెచ్ఓ రంగనాథ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి, శ్రావణి,ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని గృహాలను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## పొల్లుగారిపల్లిలో 'విజిబుల్ పోలీసింగ్'

# ప్రజల భద్రతకు భరోసా

### - సి.కె.దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కడప జిల్లాలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నట్లు సి.కె.దిన్నె సి.ఐ బాల మద్దిలేటి, ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతకొమ్మదిన్నె మండలం పరిధిలోని పొల్లుగారిపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. నేరాలను ముందస్తుగా అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు మరియు నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు. నేరాలకు తావులేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర గస్తీలు చేపడుతున్నట్లు వివరించారు.

సైబర్ నేరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. తెలియని లింకులను క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డులు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో



చిన్నపిల్లలు స్కూల్ మానకుండా ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలలో చదవాలని గ్రామ ప్రజలకు సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై కూడా హెచ్చరికలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పోలీసులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు విద్యా మందిర్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయురాలు పుష్పలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి.ఐ బాల మద్దిలేటి, ఎస్.ఐ శ్రీనివాసులు రెడ్డి విద్యార్థులకు మహిళల హక్కులు, భద్రత మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తరఫున కానిస్టేబుల్ శివ పార్వతి మాట్లాడుతూ మహిళా భద్రత, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు , చట్టపరమైన అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. అలాగే విద్యార్థులు మహిళల గౌరవం, సమాన హక్కుల




ప్రాముఖ్యతపై సందేశాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పట్టించుకోని కూటమి సర్కార్

పులివెందుల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను కూటమి సర్కార్ పట్టించుకోవడంలేదని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు శుక్రవారం బాకర పురంలోని తన నివాసంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా దర్బార్లో ప్రజా సమస్యల వినతులు స్వీకరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సమస్యలతోనూ ఆర్థికంగానూ ఇబ్బందులు పడుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టి నట్లు కూడా లేదన్నారు. రైతుల పండించిన పంటలకు కనీసం గిట్టుబాటు ధరలు కల్పించలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఓటమి ప్రభుత్వాన్ని ఎందుకు గెలిపించామా అని బాధపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.రోడ్డు భద్రతపై వాహనదారుల్లో అవగాహన పెంచేందుకు సి.కె. దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఊటుకూరు సర్కిల్ వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను వివరించారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించాలని సూచించారు.మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలిస్తామని హెచ్చరించారు. అలాగే కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్ల స్థానంలో అధిక శబ్దం వచ్చే ఇతర సైలెన్సర్లు అమర్చిన ద్విచక్ర వాహనాలను కూడా సీజ్ చేస్తామని తెలిపారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ ఉపయోగించడం చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, అలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని సి.ఐ బాల మద్దిలేటి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

# దేశానికి యువత వెన్నెముక

## – కేఎస్ఆర్ఎం ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ప్రసాద్



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని, దేశానికి యువతే వెన్నెముక అని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ప్రసాద్ పేర్కొన్నారు. కడపలో మై భారత్ మరియు కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన “వికసిత్ భారత్” జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా “50 ఇయర్స్ అఫ్ ఎమర్జెన్సీ -- లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ ” అనే అంశంపై పోటీలు కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో యువత శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇలాంటి పోటీలు నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. ప్రపంచంలో అత్యధిక యువత ఉన్న దేశం భారతదేశమని, విద్యావంతులైన యువత కూడా అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు.వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్--2026 ద్వారా యువత తమ ఆలోచనలను బయట ప్రపంచానికి తెలియజేసే మంచి అవకాశంగా మలుచుకోవాలని సూచించారు. యువత బలంగా ఉన్నప్పుడు సమాజంలో మంచి మార్పులు వస్తాయని అన్నారు. యూత్ పార్లమెంట్ ద్వారా యువతకు ప్రసంగ నైపుణ్యాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.హిస్టరీ ప్రొఫెసర్ గంగాధర్ మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించే శక్తి యువతలోనే ఉందని అన్నారు. దేశ అభివృద్ధి కోసం యువత తమ శక్తి సామర్థ్యాలను వెలికి తీయాలని సూచించారు. విజేతల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విజయాన్ని సాధించేందుకు అపజయాలను కూడా గుణపాఠంగా తీసుకోవాలని సూచించారు. చరిత్రలో మహానుభావుల విజయగాథలను తెలుసుకోవడం ద్వారా మనం కూడా విజయాన్ని సాధించే మార్గం కనుగొనవచ్చని తెలిపారు.న్యాయనిర్ణేత సుధాకర్ మాట్లాడుతూ పార్లమెంట్లో ప్రసంగించే అవకాశం కోసం ఎదురు చూడటం కాకుండా ముందుగా సరైన ప్రణాళికను రూపొందించుకోవాలని అన్నారు. ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. యువత రాజకీయాల్లో ముందడుగు వేసి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కడప జిల్లా పరిధిలోని యువత పెద్ద ఎత్తున హాజరై పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన పది మంది యువతిని జిల్లా స్థాయి విజేతలుగా ఎంపిక చేయగా, వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మయ్య, న్యాయనిర్ణేతలు రాధా, రూప, యువజన సంఘాల ప్రతినిధులు, మై భారత్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ములకలచెరువులో తిరుపతి – అకోలా వీక్లీ ఎక్స్‌ప్రెస్ స్థాపింగ్

## – ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు వెల్లడి




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకలచెరువు రైల్వే స్టేషన్‌లో 07605/07606 తిరుపతి – అకోలా – తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగుతుందని అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా శుక్రవారం బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి కనెక్టివిటీని మెరుగుపరచడం మరియు ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా చేయడం ద్వారా స్థానిక నివాసితులు,విద్యార్థులు,వ్యాపారులు మరియు ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.ఈ విజయం ఈ ప్రాంత ప్రజల నిరంతర ప్రయత్నాలు మరియు సమిష్టి స్వరాన్ని ప్రతిబింబిస్తుందని,మెరుగైన రైలు కనెక్టివిటీ ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడుతుంది మరియు చుట్టుపక్కల గ్రామాలకు రవాణాను సులభతరం చేస్తుందన్నారు.ఈ సౌకర్యాన్ని రైల్వే ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని మరియు మన ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం కొనసాగిద్దామన్నారు.

ఈ సందర్భంగా బిజెపి యువ నాయకుడు పసుపులేటి గోపి మాట్లాడుతూ మా ప్రాంత ప్రజల అభ్యర్థనను అంగీకరించినందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్,సమస్యపై కృషి చేసిన రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరికి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు.

# గుంజన నదిలో తేలిన మతిస్థిమితం లేని వ్యక్తి



గుంజన నది వద్ద మృతదేహాన్ని పరిశీలించిన రైల్వే కోడూరు సిఐ శ్రీనివాసులు

చిట్వేలిమేజర్ న్యూస్ చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి గ్రామంలో నివాసముంటున్న సుంకర సుబ్బరాయుడు, సుమారు 60 సంవత్సరాల వయసు ఆయనకు భార్య సిద్ధమ్మ, ఉంది పాత చిట్వేలి పక్కనే ఉన్న గుంజననది పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజు మేకలు మేపుకుంటూ జీవనం సాగించేవారు. మధ్యకాలంలో ప్రమాదవశాత్తు అతనికి గాయాలవుగా మతిస్థిమితం లేనివాడిగా తిరిగేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ ఆదివారం, నుండి కనపడకుండా వెళ్ళినట్లు సమాచారం, శుక్రవారం, సాయంత్రం తుమ్మచట్లపల్లి గ్రామం వెనుక వైపున ఉన్న గుంజను నది వద్ద శవం నీళ్లలో తేలి ఉన్న విషయాన్ని పోలీసులకు తెలిసింది. తెలిసిన వెంటనే రైల్వే కోడూర్ రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకున్నారు. మృతదేహాన్ని సందర్శించి క్షుణ్ణంగా ఆరా తీశారు. పాత చిట్వేలి లో కాపురం ఉన్నట్లు మతిస్థిమితం లేక పాత చిట్వేలి పక్కనే ఉన్న గుంజను నదిలో పడి తుమ్మ చెట్ల పల్లి గ్రామం వెనుకాల ఉన్న గుంజన నదిలో తేలినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చిమ్మ చీకటిలో మృతదేహం వద్దకు పోలీసులు చేరుకుని వారి బంధువులకు పూర్తి సమాచారం అందజేశారు. పోస్టుమార్టం నిర్వహిస్తామని సీఐ శ్రీనివాసులుతెలిపారు. పెట్టకేలకు మృతదేహం లభ్యం కావడంతో హఠా ఉట్టిన వారి కుటుంబ సభ్యులను పిలిపించి మృతదేహాన్ని గుర్తించారు. పూర్తి సమాచారం సేకరిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# కేవీకేలో వ్యవసాయం - గ్రామీణ పరివర్తనపై పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రత్యక్ష వీక్షణ..

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2026 బడ్జెట్‌లో వ్యవసాయం మరియు గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే), ఊటుకూరు ఆధ్వర్యంలో "వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన" అనే అంశంపై పోస్ట్ బడ్జెట్ వెబినార్ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, వ్యవసాయ రంగ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఈ వెబినార్‌లో చర్చించారని పేర్కొన్నారు.




వెబినార్‌లో ప్రధానంగా పశుసంవర్ధక విలువ శృంఖలలో ప్రైవేట్ పెట్టుబడులు, రిజర్వాయర్లు మరియు అమృత సరోవర్ల సమగ్ర అభివృద్ధి ద్వారా మత్స్యరంగ బలోపేతం, కొబ్బరి ప్రోత్సాహక పథకం, జీడిపప్పు--కోకో అభివృద్ధి కార్యక్రమం, అగ్రోఫారెస్ట్రీ ద్వారా చందనం మరియు అగర్వుడ్ ప్రోత్సాహం, ఆల్మండ్, వాల్‌నట్, చిల్గోజా పంటల అభివృద్ధి వ్యూహాలు, వ్యవసాయం కోసం కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ మౌలిక వసతులు, గ్రామీణ మహిళల ఆధ్వర్యంలోని వ్యాపారాల కోసం షీ-మార్ట్స్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆన్‌లైన్ ద్వారా పాల్గొని ప్రత్యేక ప్రసంగం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు, డిజిటల్ వ్యవసాయం, మహిళల ఆధ్వర్యంలోని గ్రామీణ వ్యాపారాలు, మత్స్య పశుసంవర్ధక రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఈ సందర్భంగా ఆత్మ పథక సంచాలకులు డా. విజయలక్ష్మి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధాన మంత్రి కిసాన్ మాన్‌ధన్ యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటి ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.

సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజ మాట్లాడుతూ రైతులు మట్టిపరీక్షలు చేయించుకొని భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వినియోగించాలని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులను వినియోగించడం ద్వారా భూమి, నీరు, వాతావరణాన్ని సంరక్షించవచ్చని చెప్పారు.

జిల్లా ప్రాజెక్ట్ అధికారి ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గించి భూసారాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. దీర్ఘకాలికంగా రైతులకు లాభదాయకమైన వ్యవసాయం సాధ్యమవుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. యస్. ప్రశాంతి, డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి తదితరులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.